# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 548 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు : గురువారం 22 మే 2025

DIGITAL EDITION


## మావోయిస్టులపై విజయం సాధించాం

ప్రజా గొంతుక డెస్క్ మృతుల్లో మావోయిస్ట్ పార్టీ జనరల్ సెక్రెటరీ నంబాల కేశవరావు అలియాస్ బసవరాజ్ అలియాస్ గంగన్న ఉన్నట్టు కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటించారు. ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోడీ స్పందిస్తూ.. మావోయిస్టులపై ఈ అద్భుత విజయాన్ని సాధించిన భద్రతా బలగాలను అభినందిస్తున్నాను అన్నారు. దేశంలో ప్రజలకు శాంతియుత జీవనాన్ని అందించడం కోసం మావోయిస్టులను, మావోయిజాన్ని తొలగిస్తామని ప్రకటించారు. ఈ మేరకు ప్రధాని తన ఎక్స్ ఖాతా వేదికగా ట్వీట్ చేశారు. కాగా కాసేపటి క్రితమే కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. 2026 మార్చి 31వ తేదీ నాటికి దేశంలోనే మావోయిస్టులు లేకుండా చేస్తామని తెలిపారు. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్ ద్వారా ఇప్పటివరకు 84 మంది మావోయిస్టులు లొంగిపోయారని, 50 మందికి పైగా అరెస్ట్ చేశామని చెప్పారు. మావోయిస్టు పార్టీ ఉద్యమానికి నంబాల కేశవరావు వెన్నెముకగా ఉన్నారని చెప్పారు.



## దీపం పథకం లబ్దిదారులకు గుడ్ న్యూస్

ప్రజా గొంతుక డెస్క్ దీపం పథకం లబ్దిదారులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. దీపం పథకం లబ్దిదారులకు ముందుగానే రాయితీ డబ్బులను అకౌంట్లలో జమ చేయనున్నట్టుగా ప్రకటించింది. మంత్రి నాదెండ్ల మనోహర్... దీపం పథకం లబ్దిదారులకు గుడ్ న్యూస్ చెప్పారు. దీపం 2.0 పథకం గురించి కేబినెట్‌లో కీలక నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. దీపం 2 పథకం కింద మొదటి ఫేజ్‌లో దాదాపు 99 లక్షల 70 వేల మంది లబ్దిదారులు ఉచిత గ్యాస్ సిలిండర్ సౌకర్యాన్ని వినియోగించుకున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రెండో ఫేజ్ ఏప్రిల్ నుంచి జూలై వరకు ఉందని... అయితే ఇప్పటికే 70 లక్షల మంది ఉచిత గ్యాస్ సిలిండర్ బుకింగ్ చేసుకున్నారని చెప్పారు. అయితే ఫేజ్ 3 లో మాత్రం ముందుగానే లబ్దిదారుల అకౌంట్‌లలో డబ్బులు వేసే విధంగా కేబినెట్ నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. లాజిస్టిక్స్ ఇష్యూస్, ట్రాన్సాక్షన్‌లో వస్తున్న కొన్ని కొన్ని ఇష్యూస్ వల్ల చాలా మంది లబ్దిదారులు ఆందోళన చెందుతున్నారని... వాటిని అధిగమించే విధంగా ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు



## మంత్రి కి తప్పిన పెను ప్రమాదం

ప్రజా గొంతుక డెస్క్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రయాణిస్తున్న హెలికాప్టర్ అత్యవసర ల్యాండింగ్ చేశారు. వాతావరణ పరిస్థితి సరిగా లేకపోవడంతో హెలికాప్టర్ ఎమర్జెన్సీ ల్యాండింగ్ అయింది. దీంతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి పెను ప్రమాదం తప్పింది. మంత్రి కోదాడ నుంచి హుజూర్ నగర్‌కు రోడ్డు మార్గంలో వెళ్లిపోయారు. యధావిధిగా తన పర్యటనను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కొనసాగించారు. హుజూర్ నగర్ నియోజకవర్గంలో సుడిగాలి పర్యటనకు మంత్రి త్తమ్ కుమార్ రెడ్డి ఏర్పాట్లు చేసుకున్నారు. ఇందుకోసం హైదరాబాద్ నుండి ప్రత్యేక హెలికాప్టర్ లో మంత్రి ఉత్తమ్ బయలుదేరారు. కోదాడ సమీపంలోకి రాగానే వాతావరణంలో మార్పులు చోటుచేసుకున్నాయి. ఒక్కసారిగా మబ్బులు కమ్ముకోవడం, సన్నపాటి వర్షం కూడా ప్రారంభమైంది. కమ్ముకున్న మబ్బులు, గాలివాన నేపథ్యంలో ఫైలట్ అప్రమత్తమయ్యారు. వాతావరణ శాఖ సూచన మేరకు ఉత్తమ్ ప్రయాణిస్తున్న చాపర్‌ను కోదాడలో అత్యవసర ల్యాండింగ్ చేశారు.



## హైదరాబాద్‌కు రెడ్ అలర్ట్

ప్రజా గొంతుక డెస్క్ హైదరాబాద్ లో కుండపోత వర్షం కురుస్తోంది. ఒక్కసారిగా దట్టమైన మబ్బులు కమ్ముకుని చిన్నచిన్నగా మొదలైన వర్షం జోరందుకుంది. వర్షంతో రోడ్లన్ని జలమయమయ్యాయి. లంచ్ సమయానికి మొదలైన వర్షం ఇంకా కురుస్తూనే ఉంది. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. అవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావద్దని హెచ్చరికలు జారీ చేశారు. రానున్న మూడు రోజుల్లో తెలంగాణలోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది వాతావరణ శాఖ హెచ్చరించింది.



## ఎస్‌బీఐ బ్యాంకులో కన్నడ వివాదం..

ప్రజా గొంతుక డెస్క్ కర్నాటకలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన ఓ మేనేజర్ .. కన్నడ భాషలో మాట్లాడేందుకు నిరాకరించింది. కస్టమర్‌తో హిందీ తప్ప మరో భాషలో మాట్లాడబోనని తేల్చి చెప్పింది. బ్యాంక్ మేనేజర్, కస్టమర్ మధ్య జరిగిన వాగ్వాదానికి చెందిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్ర సీఎం సిద్దరామయ్య తన ఎక్స్ అకౌంట్‌లో స్పందించారు. కన్నడ భాష మాట్లాడలేకపోయిన ఆ బ్యాంక్ మేనేజర్‌ను బదిలీ చేసినట్లు సీఎం సిద్దరామయ్య తెలిపారు.



## నోటీసులు ఎన్ని ఇచ్చినా ఎదుర్కొంటాం



ప్రజా గొంతుక డెస్క్ నోటీసులు ఎన్ని ఇచ్చినా ధైర్యంగా ఎదుర్కొంటాం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. చట్టాలు, న్యాయ వ్యవస్థపై తమకు నమ్మకం ఉంది. కాంగ్రెస్, బీజేపీ ఉమ్మడి నాటకంలో భాగంగానే నోటీసులు.. ప్రజా సమస్యలను గాలికొదిలి నోటీసులు ఇస్తున్నారు. దిక్కుతోచని పరిస్థితుల్లోనే కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారని కేటీఆర్ ధ్వజమెత్తారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి.. కాంగ్రెస్, బీజేపీ కలిసి నాటకాలు ఆడుతున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధిని బలిగొంటున్నారు. ఎప్పటికైనా న్యాయం, ధర్మం గెలుస్తాయి. పజలు మిమ్మల్ని తిరస్కరించనున్నారు. రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పే రోజులు త్వరలోనే వస్తాయి. ప్రజలు తిరగబడే రోజులు వచ్చాయని కేటీఆర్ పేర్కొన్నారు.



## గూడూరు గ్రామంలో జూన్ 5న శ్రీ షిరిడి సాయిబాబా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,మే 21:శ్రీ గురు పీఠంలో జూన్ 5వ తారీఖున జరిగే శ్రీ షిరిడి సాయిబాబా ప్రాణప్రతిష్ట పూజా కార్యక్రమం సందర్భములో శ్రీ మైనంపాటి ప్రసాద్ గారు ఈ షిరిడి సాయి తత్వ బోధకులు శ్రీ సాయినాధునికి మొట్టమొదటి రోజు అలంకరించే వస్త్రాలను బహుకరించారు దత్త స్వరూపులైన షిరిడి సాయినాధుని కరుణాకటాక్షాలు శ్రీ మైనంపాటి ప్రసాద్ కుటుంబంపై సదా వర్షించాలని ప్రార్థిస్తున్నాము. శ్రీ మైనంపాటి ప్రసాద్ కి శ్రీ గురు పీఠం సభ్యులు అభినందనలు తెలియజేశారు.



## రెండవ రోజు కొనసాగిన ఉపాధ్యాయుల శిక్షణ

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 21 (ప్రజా గొంతుక):జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోఈనెల20 నుండి 24 వరకు డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఫండేషనల్ లిటరసీ అండ్ న్యూమరాసి ఐదు రోజుల శిక్షణ రెండవ రోజు కొనసాగింది. కేటీ దొడ్డి మండలం శారద ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కుంట వీధి గద్వాల నందు మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు కోర్స్ డైరెక్టర్ గా వ్యవహరించారు. ఈ ఐదు రోజుల శిక్షణకు 8 మంది ఎమ్మార్పీ లను నియమించడం జరిగింది. మండలంలోని 80 మంది ఉపాధ్యాయులు ఈ శిక్షణకు హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి ఆర్ సి సి ఓ లు పాల్గొనడం జరిగింది.

## శ్రీ గురు పీఠం ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రిక అందజేత



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మే 21 :శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ గూడూరు గ్రామంలో, శివంపేట మండలం మెదక్ జిల్లాలో మొట్టమొదటిసారిగా ప్రపంచంలోనే అరుదైన దివ్యమైన భవ్యమైన శాస్త్రోక్త దేవాలయం శ్రీ దత్తాత్రేయ మహాస్వామి కలియుగ దత్త అవతార్ల సహిత గురుపరంపర తెలియజేసే శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయం, ఆది వృక్షాల పంచవటి, శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయం లో జూన్ మూడు నాలుగు ఐదో తారీకు లో నిర్వహించే దివ్యమూర్తుల ప్రాణ ప్రతిష్ట పూజా కార్యక్రమానికి రావలసిందిగా ప్రముఖ దంత, శ్రీ గౌడ్ డెంటల్ హాస్పిటల్, రాష్ట్ర గవర్నర్ గౌరవ దంత వైద్యులు శ్రీ ఎం. ఎస్ గౌడ్గౌడ్ భార్య పేరు రమేష్ గౌడ్ శ్రీమతి విజయలక్ష్మి ని ఆహ్వానిస్తూ శ్రీ గురు పీఠం చాటిబుల్ ట్రస్ట్ గౌరవ సభ్యులు శ్రీ జిన్నారం పెద్దగౌని శ్రీనివాస్ గౌడ్ మరియు రాజ్యం బిక్షపతి ఆహ్వాన పత్రికను అందజేయడం అయినది డాక్టర్ సిఎంఎస్ గౌడ్ శ్రీమతి విజయలక్ష్మి స్పందిస్తూ మన కుటుంబం తరపున ఈ ఇలాంటి అద్భుతమైన దేవాలయాలు నిర్మించడం చాలా సంతోషకరమైన విషయం మా వంతుగా సముచిత విరాళాన్ని అందజేయగవమని తెలియజేశారు. ప్రతిష్ట కార్యక్రమానికి కుటుంబ సమేతంగా వస్తామని తెలియజేశారు. డాక్టర్ సి ఎం ఎస్ గౌడ్ ని శ్రీమతి విజయలక్ష్మి మరియు వారి కుటుంబ సభ్యులందరినీ ఆ దత్తాత్రేయ స్వామి మరియు షిరిడి సాయిబాబా సదా ఆయురారోగ్యాలతో, సకల సౌభాగ్యాలతో సుఖ సంతోషాలతో గురుదేవులను స్మరిస్తూ జీవనం సాగేలా ఆ దివ్య గురువుల కరుణ వారి కుటుంబంపై వర్షించాలని శ్రీ గురుపీఠం ట్రస్ట్ సభ్యులందరూ ప్రార్థిస్తూ డాక్టర్ సి ఎం ఎస్ గౌడ్ , శ్రీమతి విజయలక్ష్మి దంపతులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆడ పిల్లలున్న ఉన్న ఇల్లు సంతోషాల హరివిల్లు





ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు కుటుంబంలో అమ్మాయి పుడితే పండుగ చేసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు అన్నారు మధిర మున్సిపాలిటీ పరిధిలో గల మడుపల్లి లో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మాఇంటి మణిదీపం కార్యక్రమం నిర్వహించారు. మడుపల్లి కి చెందిన చింతల సైదులు కోకిల దంపతుల కుమార్తె చింతల హమాన్సీక జన్మనివ్వగా వారి తల్లిదండ్రులకు మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు ఆమె ఇంటికి వెళ్లి మిఠాయి స్వీట్ బాక్స్ పండ్లు చిన్నారికి నూతన దుస్తులు అందించి తల్లిదండ్రులను సాల్వతో సత్కరించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మధిరమండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు వారు మాట్లుతూ అమ్మాయి జన్మిస్తే ఇంటిల్లిపాదీ పండగ చేసుకోవాలని ఆడపిల్ల పుట్టటం అదృష్టమని ఇంట్లో పుట్టిన ఆడపిల్లను మగ పిల్లోడుతో పాటు సమానంగా చూడాలని వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు మున్సిపాలిటీ కమిషనర్ సంపత్ కుమార్ వార్డు ఆఫీసర్ కె సతీష్ ఐసిడిఎస్ సూర్వైజర్లు కె జ్యోతి కుమారి టి సుజాత కుమారి పి అన్నపూర్ణ సత్యవతి అంగన్వాడి టీచర్లు బి రాధామాణిక్యం సిహెచ్ మేరి కుమారి సిహెచ్ శివ కుమారి అంగన్వాడి హెల్పర్ బి అరుణ ఏఎన్ఎం సిహెచ్ సునీల రాణి హెల్త్ అసిస్టెంట్ ఎస్ నాగేశ్వరావు ఆశా కార్యకర్త యమ్ నిర్మల వైసునీత స్టాఫ్ నర్స్ బి వెంకట లక్ష్మి మరియు వారి కుటుంబ సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

# నవ భారత నిర్మాత, భారతరత్న దివంగత ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి...





జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి 21 (ప్రజా గొంతుక ):జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని రాజీవ్ సర్కిల్ నందు ఆయన విగ్రహాన్నికి జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరితమ్మ మున్సిపల్ మాజీ చైర్మన్ బిఎస్.కేశవ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పూలమా లలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం సరితమ్మ మాట్లాడుతూ భారతదేశ సాంకేతిక అభివృద్ధి ఆద్యుడు, పరిపాలనలో సంస్కరణలు తెచ్చిన నాయకులని,దేశ సౌభ్రాతృత్వం కాపాడటం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసినమహనీయులనికొనియాడారు.వారి స్ఫూర్తిగా నేడు తెలంగాణ రాష్ట్రములో సిఎం రేవంత్ రెడ్డి.టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో అభివృద్ధి జరుగుతుందని,ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఉద్యోగ, నిరుద్యోగ యువతకు యువ వికాసం, ఇందిరమ్మఇండ్లు,సన్నబియ్యం,మహిళలకు ఉచిత బస్సు సర్వీసు,రైతు రుణమాఫీ వంటి ఎన్నో పథకాలను కాంగ్రెస్ ప్రభు త్వం అమలు చేస్తుందన్నారు..ఈ కా ర్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు,కాంగ్రెస్ పార్టీపట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్, డిటిడిసి నర్సింహులు,భాస్కర్ యాదవ్, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, పెద్దపల్లి అల్వాలరాజశేఖర్రెడ్డి,డి.ఆర్.శ్రీధర్,ఖాలీం,పటేల్ శ్రీనివాసులు,లత్తిపురం వెంకట్రామి రెడ్డి, కరాటే సత్యం, దడవాయి నర్సిం హులు,జనార్ధన్ రెడ్డి,తిమోతి, కొండపల్లి రాఘవేంద్రరెడ్డి,కౌసర్బేగ్,సతీష్,కిఫాయిత్,చేపల చిన్న, ఇలియాస్,మనోజ్, కృష్ణమూర్తి, జంగంశేఖరయ్య,నారాయణ లక్ష్మణ్, తిమ్మప్ప తదితరులు ఉన్నారు

# ఘనంగా జిల్లా కేంద్రంలో తిరంగా యాత్ర.

### హాజరైన మెదక్ జిల్లా పార్లమెంటు సభ్యులు మాధవనేని రాఘవ నందన్ రావు.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,మే 21:ఆపరేషన్ సింధూర్ తో భారత సైన్యం చూపెట్టిన పరాక్రమాన్ని, ధైర్య సాహసాలను కీర్తిస్తూ భారత సైనిక చర్య విజయానికి మద్దతుగా మెదక్ జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన 'తిరంగా యాత్ర' కు ముఖ్య అతిథిగా హాజరైన మెదక్ పార్లమెంట్ సభ్యులు గౌరవ శ్రీ మాధవనేని రఘునందన్ రావు. మెదక్ పట్టణంలో గుల్షన్ క్లబ్ నుండి శివాజీ చౌక్ వరకు తిరంగా యాత్ర నిర్వహించారు. ఎంపీ మాట్లాడుతూ కాశ్మీర్ నుండే కన్యాకుమారి వైరకు సైనికులకు మద్దతుగా స్థిరంగా యాత్ర జరుగుతున్నట్లు వివరించారు. దేశంలో సైనికులకు మద్దతుగా 140 కోట్ల మంది ప్రజలు నిలబడ్డారని ఎంపీ మాధవనేని రఘునందన్ రావు అన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్,రాష్ట్ర నాయకులు మురళి యాదవ్ , రఘువీరా రెడ్డి , జిల్లా నాయకులు, రాష్ట్ర భారతీయ జనతా పార్టీ కౌన్సిలర్ మెంబర్ కొండల్ రావు , శివంపేట మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పెద్దపులి రవి , అశోక్ సాదుల , శంకర్ , సుధాకర్ , భాస్కర్ రెడ్డి మరియు శివంపేట మండల భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దేశానికి సాంకేతికతను తీసుకొచ్చింది విప్లవాత్మక మార్పులకు కారణం రాజీవ్ గాంధీ





ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నవ భారత నిర్మాత, మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులైన మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి మల్లు నందిని విక్రమార్క రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది స్వర్గీయ రాజీవ్ గాంధీ మాత్రమేనని అంతే కాకుండా అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారతదేశాన్ని నిలిపిన ఘనత కూడా రాజీవ్ గాంధీదే నని గుర్తు చేసారు. ఐటీ రంగాన్ని దేశానికి పరిచయం చేసి విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని అన్నారు. దేశ యువతను సాంకేతిక రంగం వైపు మళ్ళించమే కాకుండా ప్రపంచ దేశాల ప్రముఖ కంపెనీలకు భారతీయులనే సీఈవోలుగా ప్రాతినిధ్యం వహించే స్థాయికి భారతదేశాన్ని ముందకు నడిపించారని అన్నారు. నేటి యువత రాజీవ్ గాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేజెండ్ల సాయికుమార్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పాటిబండ్ల సత్యంబాబు పారుపల్లి విజయ్ కుమార్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్ బాణావత్ వెంకటరమణ నాయక్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దార బాలరాజు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి మరియు వివిధ హోదాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు పట్టణ డివిజన్ కమిటీ అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మండలస్థాయి టాఫర్స్ కు ఘన సన్మానం




ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుపదవ తరగతి మండల స్థాయి టాపర్స్ మాగం యశ్వంత్(577 మార్కులు) చింతోజు సాయి గౌతమ్(575మార్కులు) కు నగదు షీల్డ్ లను బహుకరించిన ఉపాధ్యాయుడు కె బి శంకరరాజు మధిర మండల విద్యాశాఖాధికారి వై ప్రభాకర్ చేతుల మీదగా పురస్కారాలు అందజేత ఇటీవల జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మధిర మండల స్థాయిలో టాపర్స్ గా నిలిచిన టీవీఎం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మాగం యశ్వంత్ (577మార్కులు)కు 1000 రూ నగదును షీల్డ్ మరియు చింతోజు సాయి గౌతమ్ (575 మార్కులులకు) 500 రూ నగదు షీల్డ్ ను మధిర మండలం ఎంపీపీస్ గర్ల్స్ లో ఎస్ జి టీ గా పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయుడు కె బి శంకర్రాజు సౌజన్యంతో మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ చేతుల మీదగా పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా యం ఇ ఓ వై ప్రభాకర్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అత్యుత్తమ మార్కులు రావడంలో ఉపాధ్యాయుల కృషి ఉందని ఈ సందర్భంగా వారిని అభినందిస్తున్నానని ఇదే ఒరవడితో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా ఉపాధ్యాయులు మరింతగా కష్టపడి పనిచేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దాత కె బి ఎస్ రాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మండల స్థాయి టాపర్స్ గా జిల్లా రాష్ట్ర ర్యాంకులను సాధించటం సంతోషాన్ని కలగ చేసిందని ఈ విద్యార్థులతో పాటు మండల స్థాయిలో అద్భుత మార్కులను సాధించిన మిగిలిన అందరి విద్యార్థులను కూడా అభినందిస్తున్నామని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో సీపీస్ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు డేవిడ్ రాజు ఎంపీపీస్ గర్ల్స్ పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు ఉపాధ్యాయ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## 75 ఏళ్ళ స్వతంత్ర భారతదేశంలో పెద్ద దన్వాడ గ్రామానికి బిటి రోడ్డు వేయకపోవడం దుర్మార్గం



జోగులాంబ గద్వాల్ జిల్లా ప్రతినిధి /ప్రజా గొంతుక జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం, పెద్ద దన్వాడ గ్రామానికి వెళ్లడానికి బీటి రోడ్డు లేక ఆ ప్రాంత గ్రామ ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతూ ప్రమాదాలకు, అనేక సమస్యలకు గురవుతున్నారని వెంటనే బిటి రోడ్డు వేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాచర్ల ప్రకాష్ డిమాండ్ చేశారు.ప్రతి సంవత్సరం మూడు లక్షల కోట్ల రూపాయల బడ్జెట్లో ఇంకా రోడ్లు అధ్వానంగా ఉండడం ప్రజలకుమెరుగైన రోడ్ల సౌకర్యం లేకపోవడం బాధకరమనీ అన్నారు.ఈ ప్రాంతాన్ని అభివృద్ధి కాకుండా నాయకులే కుట్ర చేస్తున్నారని ప్రజలంతా తిరగబడి ప్రశ్నించాలని అన్నారు ఐదేళ్లకోసారి ఓట్లు అడగడానికి వచ్చే వారిని గల్లా పట్టాలని అన్నారు ఇటు జిల్లాలో అనేక రకాలుగా రోడ్లు బాగాలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు రోడ్డు నిర్మాణం చేపట్టాలని లేదంటే ఉద్యమం చేస్తామని మాచర్ల ప్రకాష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మూఢ నమ్మకాల నిర్మూలన సంఘం జిల్లా అధ్యక్షుడు ఏదుల నాగరాజ్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు బల్గేరా ప్రతాప్, ఎక్లాస్పురం పుట్ట ప్రసాద్ ,భీమేష్, గబ్రేల్, చంద్ర తదితరులు పాల్గొన్నారు



## నూతన వధూవరులను ఆశీర్వదించిన గోపాల్ రెడ్డి ..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు .మండలంలోని ఎస్ వెంకటాపురం గ్రామానికి చెందిన బచ్చనబోయిన నారయ్య యాదవ్ లక్ష్మమ్మ దంపతుల కుమార్తె కల్పన వివాహం చింతపల్లిలో బుధవారం జరిగింది వివాహ మహోత్సవంలో నూతన వధూవరులు కల్పన - శివ యాదవ్ లను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి హాజరై ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో వెంకటాపురం మాజీ సర్పంచ్ బచ్చనబోయిన శ్రీనివాస్ యాదవ్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు



## వలిగొండలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి

వలిగొండ మే 21 ప్రజా గొంతుక ప్రతినిధి మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూతి రమేష్ మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య. బత్తిని సత్యనారాయణ. చెరుకు శివయ్య. బత్తిని సహదేవ్. కాసుల వెంకన్న చిలుకూరు సత్తిరెడ్డి. తదితరులు పాల్గొన్నారు



## సమ్మర్ క్యాంప్ ను సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 21 (ప్రజా గొంతుక):స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్ నందు నిర్వహిస్తున్న వేసవి శిభిరం ముగింపు సందర్భంగా గౌరవ జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని గారు సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ సమ్మర్ క్యాంప్ ను వినియోగించుకున్న విద్యార్థులను అభినందించారు. సమ్మర్ క్యాంపులో ఏఏ అంశాలు నేర్చుకున్నరో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. నేర్చుకున్న అంశాలు పాఠశాలలో వినియోగించుకోవాల్సిందిగా తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ అంశాల యందు బోధన చేసిన ఉపాధ్యాయులను ప్రశంచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులుజి సురేష్ గారు, ఉపాధ్యాయులు జాకీర్ హుస్సేన్, లక్ష్మణ్, తిరుమలేష్, రాజు ,జయ రాములు పాల్గొన్నారు.

## విద్యాశాఖలో సమూల మార్పులకు సీఎం శ్రీకారం.

మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) ప్రీప్రైమరీ ఏర్పాటుపై కసరత్తు – నోట్ బుక్స్రాష్ట్రవ్యాప్తంగా 41,628 స్కూళ్లలో 60 లక్షల మంది విద్యార్థులకు లబ్ధిస్కూళ్ల రిపేర్లు – అన్ని బడులకు 11వేల మంది కొత్త టీచర్లు టీచింగ్ స్కిల్స్ పెంచేందుకు ఉపాధ్యాయులకు ట్రైనింగ్ వచ్చేనెల 6 నుంచి 19వరకు మహిళాసంఘాలతో బడిబాటఇప్పటికే ఫ్రీగా బుక్స్, మిడ్ డే మిల్స్, యూనిఫామ్స్, వర్క్ బుక్స్ గత 10ఏళ్లు ప్రభుత్వ బడులను పట్టించుకోని బీఆర్ఎస్ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యాశాఖలో కీలక మార్పులు.సర్కార్ బడులతోనే ఉన్నత విద్యాప్రమాణాలు- రండి చదవండి.లీడ్ ఇండియా - కేఎల్ఆర్ ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు స్కిల్స్ డెవలప్ మెంట్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి-కాంగ్రెస్ నేత, మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి.



## ముందుకు సాగని మన ఊరు మన బడి






ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులినాగారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మన ఊరు మనబడిలో భాగంగా అదనపు తరగతి గదులు డైనింగ్ హాల్ నిర్మాణ పనులు రూ" 94 లక్షలు నిధులు మంజూరయ్యాయి.. గుత్తదారు. కొత్త భవన నిర్మాణాలకు పిల్లర్లు వేసి వదిలేశారు. పనులు సాగడం లేదు విద్యార్థులు గదులు సరిపోలేక ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థినీ విద్యార్థులు అదనపు గదులు లేక.. చాలా ఇబ్బందులు పడుతున్నప్పటికీ... అధికారుల తప్పిదం వలన ప్రధానోపాధ్యాయులు టీచర్స్ ఉన్న గదులలోనే.. పాటలు నేర్పించడం జరుగుతుంది.. అలాగే తరగతి గదిని వంటగది లేకపోవడంతో... వంటగది కోసం ప్రత్యేకంగా వాడడం జరుగుతుంది. మరియు టాయిలెట్స్ కరెక్టుగా లేకపోవడంతో... విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.... ఏకంగా ఒక క్లాస్ రూమ్ ని పూర్తిగా నేలమట్టం చేసి కొత్తగా నిర్మించాలనుకున్నారు... ఉన్నదానికే దిక్కు లేదంటే.... కొత్త దానికి శ్రీకారం చుట్టారు.... మహేశ్వరం నియోజకవర్గానికి... తొలి గడపగా చెప్పుకునే... నాగారం గ్రామం... ప్రభుత్వ పాఠశాల విధానం.. చూస్తే అర్థమవుతుంది ఇక్కడ ఎవరి తప్పిదం... పాలకులదా.... కాంట్రాక్టర్ కదా... ఎవరి నిర్లక్ష్యమైన సరే ఎదుర్కొనే సమస్య మాత్రం విద్యార్థిని విద్యార్థులు మాత్రమే ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి... నాగారం ప్రభుత్వ పాఠశాల ని పట్టించుకోవాలని చెప్పేసి గ్రామస్తులు వేడుకుంటున్నారు గ్రామస్తులకు విజ్ఞప్తి.... గ్రామంలో చాలామంది నాయకులు ఉన్నారు... శ్రీరామనవమి వస్తుంది అంటే... అందరూ ఒకే చోట కూర్చొని.... దేవాలయాన్ని ఎంత అంగరంగ వైభవంగా... చేస్తున్నారో... అందరికీ తెలిసిన విషయమే.. కానీ అదే దేవాలయం లాంటి స్కూల్ ఎంతోమంది విద్యార్థి విద్యార్థులను... ఉన్నత స్థాయిలోకి తీసుకెళ్లాయి అటువంటి.. ప్రభుత్వ పాఠశాలల పైన కూడా... తమ వంతు సహాయం చేయవలసిందిగా గ్రామస్తులకు అధికారులకు నాయకులకు విజ్ఞప్తి



## తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవ సభను జయప్రదం చేద్దాం



ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:తెలంగాణ జర్నలిస్టుల దిక్సూచి అల్లం నారాయణ నాయకత్వం లో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పురుడు పోసుకున్న తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రజతోత్సవాలను జయప్రదం చేద్దామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్( %౧%143) హనుమకొండ జిల్లా అధ్యక్ష,కార్యదర్శి మస్కపురి సుధాకర్ అర్షం రాజ్ కుమార్ పిలుపు నిచ్చారు తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం ఆవిర్భవించి మే 31వ తేదీతో 25 వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా హైదరాబాద్ జలవిహార్ లో నిర్వహిస్తున్న సంబరాలను గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం ధర్మసాగర్ మండల కేంద్రంలో మీడియా పాయింట్ అధ్యక్షులు గంగారపు సుధాకర్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీయూడబ్ల్యూజే హెచ్ 143 జిల్లా అధ్యక్షులు మస్కపురి సుధాకర్, ప్రధాన కార్యదర్శి అర్షంరాజ్ కుమార్ పాల్గొని మాట్లాడారు తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం నిర్వహించిన చారిత్రాత్మక పాత్రను తెలియజేయడం కోసం మే 31న టీజేఎఫ్ రజతోత్సవాలను నిర్వహిస్తుందని తెలిపారుతెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు నినాదం తో 2001 మే 31న ఆవిర్భవించిన తెలంగాణ జర్నలిస్టుల ఫోరం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు 2014 వరకు అన్ని వర్గాల ప్రజలను ఉద్యమ సంఘాలను సంఘటితం చేసిన ఘనత టీజేఎఫ్ దని గుర్తు చేశారుఇంతటి చారిత్రక నేపథ్యం కలిగిన జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవ సంబరాలకు హన్మకొండ జిల్లా నుండి జర్నలిస్ట్ లు అధిక సంఖ్యలో తరలివచ్చి విజవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు సిరిమల్లె సదానందం జిల్లా సహాయ కార్యదర్శి పొడిశెట్టి కరుణాకర్,జిల్లా నేతలు ఆదర్శ్ ,కొయ్యడ రాజు, మీడియా పాయింట్ ప్రధాన కార్యదర్శి ఇమ్మడి కమలాకర్, జర్నలిస్టులు పద్మయ, శ్రీధర్,రమేష్,రణధీర్,సుధాకర్,సదానందం , మత్తయి,మధు,షరీఫ్,ప్రఫుల్ కుమార్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు...



## కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన సబితా ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో మంజూరైన 43 కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ :- మా గవర్నమెంట్ ఏర్పడ్డ 100 రోజుల్లోనే ఇస్తామన్న తులం బంగారం, మహిళలకు 2 వేల 500, కచ్చితంగా ఇవ్వాల్సిందే అన్నారు అన్నారు.. అలాగే కేసీఆర్ కిట్టు తరహా కిట్టు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ చెక్కులు అందుకుంటున్న సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేశారు... కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల లబ్ధిదారులు, ప్రింట్ మరియు ఎలోక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

## రైతులకు సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు ..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు.. రైతులకు 50 శాతం సబ్సిడీపై పచ్చి రొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి కంచర్ల మాధవరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు జీలుగా 30 కేజీ సంచి రూ 2137 జనుము 40 కేజీల సంచి రూ 2510 ఉన్నట్లు తెలిపారు రైతులు తమ భూమి పాస్ పుస్తకం ఆధార్ కార్డు జిరాక్స్ లతో వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని కోరారు జీలుగా 125 కింటాలు జనుము 50 కింటాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు





## అంజన్న ఆలయానికి 2079 పీట్ల మ్యాట్ బహుకరణ

ప్రజా గొంతుక /మల్యాల కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో భక్తుల సౌకర్యార్థం హైదరాబాద్ కి చెందిన పలువు స్నేహితులు మ్యాట్ (కార్పెట్) బహుకరించారు. రూపాయల 2.5 లక్షతో కొనుగోలు చేసిన 2079 ఫీట్ల మ్యాట్ ను ఆలయ ఈవో శ్రీకాంత్ రావుకు అందజేశారు. ఇటీవల కొండగట్టు అంజన్న దర్శనానికి వచ్చే భక్తుల ఇబ్బందులను దృష్ట్యా మ్యాట్ అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మధుసూదన్ గౌడ్, డీఈ రఘునందన్, మ్యాట్ బహుకరించిన వెంకట సాయినాథ్, వరుణ్, రాజేశ్, పురుషోత్తం రెడ్డి, వెంకట్ నాయక్, కరీంనగర్ మాజీ కోఆప్షన్ నెంబర్ జమీల్, తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ జోసెఫ్ హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా : మే:21సబ్ జూనియర్ నెట్ బాల్ బాలికల విభాగంలో నల్లగొండ జిల్లా జట్టుకు రెండవ స్థానం జనగామ జిల్లా బతుకమ్మ కుంట స్టేడియంలో ఈనెల 15 16 17 18 వ తేదీలలో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ నెట్ బాల్ టోర్నమెంట్ బాలికల విభాగంలో నల్లగొండ జిల్లా జుట్టు ఉత్తమ ప్రతిభ కనబరిచి రెండవ స్థానం సాధించారని, నల్లగొండ జిల్లా జట్టు రెండవ స్థానం సాధించడంలో సెయింట్ జోసెఫ్ హై స్కూల్ విద్యార్థులు కీలక పాత్ర పోషించారని ఉమ్మడి నల్లగొండ జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ జె కిరణ్ కుమార్ తెలిపారు, ఈరోజు స్థానిక సెయింట్ జోసెఫ్ హై స్కూల్ నందు నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ నెట్ బాల్ టోర్నమెంట్ బాలికల విభాగంలో పాల్గొన్న క్రీడాకారులను నాగార్జునసాగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను నాయక్, ఉమ్మడి నల్లగొండ జిల్లా కబాడీ ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి కర్తయ్య, సెయింట్ జోసెఫ్ హై స్కూల్ ప్రిన్సిపల్ సిస్టర్ లలిత, సిస్టర్ మాతీన మరియు పాఠశాల పిఈటి జై కిరణ్ కుమార్ లు అభినందించారు.



# ధర్మసాగర్ మండల కేంద్రంలో 59 లక్షల సిసి రోడ్ల ప్రారంభోత్సవం

## అంగన్వాడీ కేంద్రం శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి





ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గ ప్రతినిధి ప్రసాద్:ధర్మసాగర్ మండల కేంద్రంలో 59 లక్షల ఈజీఎస్ నిధులతో నిర్మించిన నాలుగు సిసి రోడ్లను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు అనంతరం ప్రాథమిక పాఠశాల ఆవరణలో 12 లక్షలతో నిర్మించనున్న అంగన్వాడీ కేంద్రం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్వాడీ భవనాన్ని ఆరు నెలలలో పూర్తి చేయాలని 12 లక్షల నిధులు సరిపోకపోతే అదనపు నిధులు మంజూరు చేస్తానని అన్నారు ధర్మసాగర్ గ్రామంలో మోడల్ కాలనీ ఎస్సీ కాలనీలలో రోడ్లు డ్రైనేజీ నిర్మించాల్సిన అవసరం ఉందని త్వరలోనే మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు పేద ప్రజల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చే ప్రయత్నం చేస్తుందని అన్నారు ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని స్పష్టం చేశారు గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరు తొ ఉదర గొట్టిందని కానీ ఒక్క ఇల్లు ఇవ్వలేదని ఏద్దేవా చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం ఒకే ఏడాదిలో 4 లక్షల 50 వేల ఇళ్ల నిర్మాణానికి 22 వేల 500కోట్లను ఖర్చు చేస్తుందని తెలిపారు పేద ప్రజలకు నిజమైన లబ్ధిదారులకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతాయాని స్పష్టం చేశారు ధర్మసాగర్ గ్రామానికి 68ఇల్లు మంజూరు అయ్యాయని ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. మంజూరు అయిన రెండు నెలలలో ఇంటి నిర్మాణం చేపట్టకపోతే మంజూరు రద్దు అవుతుందని తెలిపారు. అలాగే ఇంటి నిర్మాణం 600 అడుగుల లోపు ఉండాలని 600అడుగులు దాటితే బిల్లులు రావడం ఇబ్బంది అవుతుందని తెలిపారు రైతు రుణ మాఫీ సన్నాలకు 500 బోనస్ రైతు భరోసా పథకాలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా కోటి రేషన్ కార్డుల ద్వారా 3 కోట్ల 10 లక్షల మందికి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు ఇలాంటి గొప్ప ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మీ అందరి ఆశీర్వాదలు ఉండాలని కోరారు ఈ కార్యక్రమంల మండల అధికారులు నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని తీసుకువచ్చిన

# మహానీయులు రాజీవ్ గాంధీ





ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్రామకృష్ణాపూర్ బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు జిల్లా అధికార ప్రతినిధి ఒడ్నాల శ్రీనివాస్ సీనియర్ నాయకులు శ్యామ్ గౌడ్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ చనిపోయి 34 సంవత్సరాల వుతుంది అని ఆయన చేసిన మంచి పనులు మన కళ్ళ ముందు కనబడుతున్నాయని భారతదేశాన్ని ఆధునీకరణ వైపుగా మళ్ళించిన దార్శనికుడు ఐటీ సెక్టార్, యువతకు ఓటు హక్కును 21 సంవత్సరం నుండి 18 సంవత్సరాలకు మర్చి ప్రజాస్వామ్యం లో భాగం చేసారని, టెలీకామ్, విద్య, వ్యవసాయ రంగాలలో విప్లవత్మక మార్పులకు ఆద్యుడు విద్యారంగంలో నేషనల్ ఎద్యుకేషన్ పాలసీని తీసుకువచ్చారని, ఎమ్మెల్యేలు ఎంపీలు ఒక పార్టీ నుండి మరో పార్టీలోకి చేరకుండా ప్రజస్వామ్యాన్ని కాపాడాలనే ఉద్దేశంతో పార్టీ ఫిరాయింపుల చట్టం తీసుకువచ్చారని,దేశం కోసం ప్రాణాలు కోల్పోయిన మహా నాయకుడు అని కొనియాడారు.ఎల్టిటి తీవ్రవాదుల బాంబు దాడికి ప్రాణాలు కోల్పోయారని, ఆయన హయాంలో వినియోగదారుల హక్కుల రక్షణ చట్టాన్ని తీసుకొచ్చారని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం వల్ల దళితులకు న్యాయం చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మహంకాళి శ్రీనివాస్,పలిగిరి కనకరాజు, గోపు రాజం, ఎండి లాడెన్, ఉప్పులేటి సురేష్, బత్తుల వేణు, బుడిగే శ్రీను, బొద్దుల ప్రేంసాగర్,బోనగిరి రవీందర్,ములుపోజు భాస్కర్,గండి కుమార్ గౌడ్, రామకృష్ణ,రామ్ సాయి,భైర మల్లేష్,మల్యాల బాలకృష్ణ,మల్లేష్,మరపాక రాజయ్య,కనుకుంట్ల కనకయ్య,మస్కం సంపత్,ఒజ్జ ముత్తయ్య, సుధాకర్ మహిళ నాయకురాలు పుష్ప సునీత తదితరులు పాల్గొన్నారు.



# హలో బహుజనా.

# చలో భద్రాచలం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాభద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట, భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి భద్రాచలం పట్టణం లో ఏర్పాటుచేసిన భారత రాజ్యాంగ పరిరక్షణ సదస్సుకు బహుజనులు వేలాదిగా తరలిరావాలని జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి పిలుపునిచ్చారు.ఈనెల 25 ఆదివారం భద్రాచలం పట్టణంలోని కేకే ఫంక్షన్ హాల్ లో జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ రక్షణ సదస్సు నిర్వహిస్తున్న నేపథ్యంలో జాతీయ మాల మహానాడు జిల్లా కమిటీ నాయకులు జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తూ ముఖ్య కార్యకర్తలతో సమావేశాలు.నిర్వహిస్తున్నారు.బుధవారం అశ్వరావుపేట నియోజకవర్గంలోని దమ్మపేట మండల కేంద్రంలో నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ముందుగా నాయకులు నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణతో సదస్సుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరింపజేశారు.అనంతరం మండల కేంద్రంలో జరిగిన మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా అధ్యక్షులు రమణమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాలతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి భారత రాజ్యాంగ పరిరక్షణ సదస్సును ఈనెల 25న భద్రాచలం పట్టణంలోని కేకే ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ సామాజిక ఉద్యమ నాయకులు, బహుజన గొంతుక, గౌరవ ఎమ్మెల్సీ డాక్టర్ అద్దంకి దయాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని భారత రాజ్యాంగ పరిరక్షణకు సంబంధించి ప్రధాన వక్తగా ప్రసంగించనున్నారని తెలిపారు.అనంతరం నూతన ఎమ్మెల్సీ డాక్టర్ అద్దంకి దయాకర్ కు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుండి,మండలాల నుండి బహుజన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఎడెల్లి గణపతి,జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్, జిల్లా నాయకులు బొజ్జా రమేష్, అల్లాడి రామారావు, భద్రాచలం నియోజకవర్గం నాయకులు నెట్ అబ్బులు, రంజా సుమన్, అశ్వరావుపేట నియోజకవర్గ నాయకులు గుమ్మల గోపి, తూముపాటి శ్రీను,అల్లాడి చరణ్, అల్లాడి బాబి,తూముపాటి వెంకన్న బాబు,దమ్మపేట మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులకు

# అవగాహన సదస్సు



ప్రజా గొంతుక న్యూస్ మే 21 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా ప్రపంచ రక్తపోటు దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తగూడెం ఏరియాలోని వీకే వర్క్‌షాప్‌లో రక్తపోటుపై అవగాహన సదస్సు నిర్వహించారు. వర్క్‌షాప్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎ. ఉపేందర్ బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పిట్ కార్యదర్శి మధు కృష్ణ అధ్యక్షత వహించారు. సింగరేణి ప్రధాన ఆసుపత్రి డాక్టర్ లలిత ముఖ్య అతిథిగా పాల్గొని కార్మికులకు రక్తపోటు నియంత్రణకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు.డాక్టర్ లలిత మాట్లాడుతూ, రక్తపోటు నియంత్రణకు కొన్ని ముఖ్య సూచనలు చేశారు. ఉప్పు, కొవ్వు, చక్కెర తగ్గించి పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు ఎక్కువగా తీసుకోవలని,పొటాషియం అధికంగా ఉండే అరటిపండ్లు, ఆకుకూరలు వంటివి మేలు చేస్తాయనీ ప్రతిరోజూ కనీసం 30 నిమిషాల పాటు వేగంగా నడవడం, జాగింగ్, సైక్లింగ్ వంటివి చేయాలన్నారు. అధిక బరువు రక్తపోటుకు ప్రధాన కారణమని మద్యపానం, ధూమపానం మానేయాలని ఈ అలవాట్లు రక్తపోటును తీవ్రతరం చేస్తాయి.ధ్యానం, యోగా, శ్వాస వ్యాయామాలు ఒత్తిడిని తగ్గించి రక్తపోటును అదుపులో ఉంచుతాయనీ, రోజుకు 7-8 గంటల నాణ్యమైన నిద్ర చాలా అవసరమని, రక్తపోటును ఎప్పటికప్పుడు పరీక్షించుకుంటూ వైద్యుల సలహాలు, సూచనలు పాటించాలని. సొంత వైద్యం చేసుకోవద్దని. ఒకవేళ వైద్యులు మందులు సూచిస్తే, వాటిని క్రమం తప్పకుండా వాడలనిఈ జాగ్రత్తలు పాటించడం ద్వారా రక్తపోటును అదుపులో ఉంచుకోవడమే కాకుండా, గుండె జబ్బులు, స్ట్రోక్ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యల నుండి మిమ్మల్ని మీరు కాపాడుకోవచ్చనీ తెలిపారు.వర్క్‌షాప్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఉపేందర్ మాట్లాడుతూ, సింగరేణి సంస్థ సి అండ్ ఎండీ శ్రీ బలరాం కార్మికుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు ఆ ఆదేశాలను అమలు చేస్తూ కార్మికుల శ్రేయస్సు కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. కార్మికులు దురలవాట్లకు దూరంగా ఉండాలని తమ ఆరోగ్యం పట్ల తప్పకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి మధు కృష్ణ మాట్లాడుతూ, రక్తపోటు కొరకు తమ వర్క్ షాప్ కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించి కార్మిక శ్రేయస్సు కోసం పాటుపడుతున్న సంస్థ సి అండ్ ఎండీ శ్రీ బలరాం గారికి, జనరల్ మేనేజర్ షాలెం రాజు గారికి కృతజ్ఞతలు తెలిపారు. యాజమాన్యం మరియు వైద్యుల సూచనల మేరకు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకుంటామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ పిట్ కార్యదర్శి సత్తార్ పాషా ఓట్ ఆఫ్ థాంక్స్ చెబుతూ, కార్మికులందరూ ఆరోగ్య సూత్రాలను పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఫోర్‌మెన్‌లు నాగమోహన్, వెంకట్రామ్, రవి, సీనియర్ కార్మికులు, అన్ని సెక్షన్ల కార్మికులు, అప్రెంటిస్‌లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నూతన గృహప్రవేశం సందర్భంగా...

భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించిన,

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 21 (ప్రజా గొంతుక):జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో అయిజ ఎంపీడీవో ఆఫీస్ లో పనిచేస్తున్న శ్రీ మహేష్ పిలుపుమేరకు నూతన గృహప్రవేశం సందర్భంగా అయిజ అఖిలపక్ష కమిటీ నాయకులు గృహన్ని సందర్శించి వారికి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని బహూకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ నాయకులు నాగరదొడ్డి వెంకట రాములు, కురువ పల్లయ్య, దండోరా ఆంజనే యులు, నరేంద్ర వర్మ, శ్రీకాంత్, ప్రసాద్ , రాజు, ప్రభుదాసు, పులికల్ భీమన్న, రాయపురం వీరేష్ తదితరులు పాల్గొన్నారు.



# వివాహ వేడుకకు హాజరైన...

గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జిబాసు హనుమంతు నాయుడు,

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 21 (ప్రజా గొంతుక): గద్వాల జిల్లాగట్టుమండల కేంద్రంలో కృష్ణ వెడ్స్ మానస ల వివాహ వేడుకకు హాజరై, నూతన వధూవరులను అక్షింతలు వేసి, ఆశీర్వదించి, శుభాకాం క్షలు తెలిపారు.వీరి వెంట టిఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకటేష్,ఎస్.రాము నాయుడు,కంగారుతిమ్మప్ప,సామెలు,కృష్ణ,లోకేష్,నరసింహులు,వీరేష్,నల్లగట్టు రాముడు లు ఉన్నారు.

# దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహా నాయకుడు రాజీవ్ గాంధీ...



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 21 (ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ జనరల్ సెక్రెటరీ తప్పెట్లమోర్స్,శీను మాట్లాడుతూ భారతదేశ సాంకేతిక అభివృద్ధి ఆద్యుడు పరిపాలనలో సంస్కరణలు తెచ్చిన నాయకులని,దేశ సౌభ్రాదృత్వం కాపాడటం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన మహనీయుల స్ఫూర్తిగా నేడు తెలంగాణ రాష్ట్రములో సిఎం రేవంత్ రెడ్డి ఏఐసిసి సెక్రెటరీ చతిస్గడ్ ఇన్చార్జి అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ యస్. ఎ. సంపత్ కుమార్ గద్వాల నియోజ కవర్గ ఇన్చార్జి సరిత తిరుపతయ్య సారథ్యంలో జిల్లా అభివృద్ధి జరుగు తుందని,ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఉద్యోగ, నిరుద్యోగ యువతకు యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు,సన్న బియ్యం,మహిళలకు ఉచిత బస్సు సర్వీసు,రైతు రుణమాఫీ వంటి ఎన్నో పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ప్రేమరాజు, అబ్రహం, శేఖర్ రాజు తదితరులు పాల్గొని నివాళులు అర్పించడం జరిగింది.

# బాల్య వివాహాలను ఆరికడదాం...




జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 21 (ప్రజా గొంతుక ):మల్దకల్ మండల పరిధిలోని మద్దలబండ గ్రామంలో మహిళా శిశు సంక్షేమ శాఖ వారి జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాల్య వివాహాలను నివారించడం, బాల కార్మికులను నిర్మూలించడం మరియు వివిధ హింసల నుండి పిల్లలను రక్షించడం పై అవగాహన కార్యక్రమం కల్పిస్తూబాలల సంరక్షణ కౌన్సిలర్ సురేష్ మాట్లాడుతూ బాలలం దరు శ్వేతాయుత వాతావరణం లో పెరగాలని, చిన్న వయస్సులో పెళ్ళిలు చేయడం చట్ట రీత్యా నేరమని, బాల్య వివాహాలు చేయడం వల్ల కలిగే సమస్యలు, నష్టాలు గురించి అవగాహన కల్పించారు, అలాగే బాల కార్మిక వ్యవస్థ వలన పిల్లల భవిష్యత్తు నాశనం అవు తుందని అందుకే పిల్లలను బడికి క్రమం తప్పకుండా హాజరు అయ్యేలా చేయాల ని తల్లితండ్రులకు అవగాహన కల్పించారు.అవుట్ రీచ్ వర్కర్ ప్రకాష్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు పిల్లల పైన ఆధారపడి ఉందని, అందుకు బాలల అభివృద్ధి దేశాభివృద్ధి అని పిల్లలు ఆరోగ్య వంతం గా విద్యాతో పాటుగా ఆటలలో రాణించాలని అన్నారు.బాలలపై ఏవిధమైన వేధింపులు, అకృత్యాలు, హింస జరగకుండా ఉండటంతో పాటు పిల్లలంతా ఆనందంగా ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత తల్లితండ్రులు మీద ఉందని అన్నారు . అలాగే బాల్య వివాహాలు, బాల కార్మికులు బాలల పై జరిగే శారీరక, మనషిక మరియు లైంగిక వేదింపులు నుండి రక్షణకై చైత్యనం అవ్వాలని మరియు ఇట్టి సమాచారాన్ని 1098 కాల్ చేసి సమాచారం అందించా లని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఈశ్వరయ్య, అవుట్ రీచ్ వర్కర్ ప్రకాష్, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్ నాయక్, ఆశ కార్యకర్తలు, గ్రామస్తులు ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు .

## ప్రసాద్ మనిషా వివాహ వేడుకల్లో పాల్గొన్న

## భాస్కర్ జర్నలిస్టు బృందం...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 21( ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని పాల్వాయి గ్రామానికి చెందిన ప్రసాద్ మనిషాల అభిప్రాయం మేరకు వివాహ వేడుకల్లో పాల్గొని అక్షింతలు వేసి నిండు నూరేళ్లు ఆరోగ్య





ఐశ్వర్యాలతో ఉండాలని ఆ దేవుని మనసారా కోరుతూ వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ల సంఘం మాజీ అధ్యక్షుడు పాల్వాయి రంజిత్ కుమార్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మహేశ్వరమ్మ భర్త కురుమన్న లు పాల్గొన్నారు.




## బిజెపి నాయకుల అక్రమ అరెస్టులు

ప్రజా గొంతుక మే 21 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండతెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర పోలీసులు భారత రాజ్యాంగాన్ని అవమానపరుస్తున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్ అన్నారు ఈరోజు నల్గొండలో వర్క్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఎంఐఎం ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసన సభను అడ్డుకుంటారనే నెపంతో స్థానిక బిజెపి నాయకులను పోలీసులు అరెస్టు చేయడం సిగ్గుమాలిన చర్య అని ఆయన అన్నారు నిత్యం భారత రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని బిజెపిని విమర్శిస్తున్న కాంగ్రెస్ పార్టీ నేతలు అదే రాజ్యాంగం ప్రకారం భారత పార్లమెంటులో బిల్లు పెట్టి చట్టం రూపం దాల్చిన వక్స్ అమెండ్మెంట్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ ఎంఐఎం మరియు కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న నిరసన సభకు అనుమతి ఇచ్చి బిజెపి నేతలను అరెస్టు చేయడం వారి దివాలా కోరుతనానికి నిదర్శనమని ఆయన అన్నారు. అరెస్ట్ అయిన వారిలో దళిత మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకురి నరసింహ, గుండాల అంజయ్య, రాము నాయక్, రెడ్డి శంకర్, అప్పం అజయ్ ఉన్నారు

## తాగునీటి సమస్యపై వెంటనే స్పందించిన

## గ్రామ పంచాయతీ అధికారులు

కొందుర్గు, మే 21 (ప్రజా గొంతుక):రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలానికి చెందిన చెక్కలోనిగూడ గ్రామంలో గత రెండు రోజులుగా తాగునీటి సమస్య ఎదురైంది. గ్రామంలో ఉన్న బోరు మోటార్ రిపేర్ కావడంతో గ్రామస్థులు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి, కేటీఆర్ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు జి. విజయ్ కుమార్ వెంటనే గ్రామ పంచాయతీ సెక్రటరీ సురేఖ మేడం మరియు ఎండి. ఫార్మష్ గారిని ఫోన్ ద్వారా సంప్రదించి సమస్యను వివరించారు.వెంటనే స్పందించిన



గ్రామ సిబ్బంది, గ్రామానికి కొత్త స్టార్టర్ సెట్ ఏర్పాటు చేయించి బోరు మోటార్ను మరమ్మతు చేయించారు. తక్కువ సమయంలో స్పందించి నీటి సమస్యకు పరిష్కారం చూపిన పంచాయతీ అధికారుల తక్షణ చర్యను విజయ్ కుమార్ ప్రశంసించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ప్రజలకు ఎప్పటికప్పుడు సేవలందించడమే ప్రభుత్వ లక్ష్యం. చిన్న సమస్యను పెద్ద సమస్యగా మారే ముందు పరిష్కరించడం మా విధి. అధికారులు చొరవగా స్పందించడం అభినందనీయం. గ్రామాభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలి," అని అన్నారు.గ్రామస్థులు కూడా అధికారుల స్పందనపై హర్షం వ్యక్తం చేస్తూ పంచాయతీ సిబ్బందికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్నికలను తలపించేలా

## ప్రవేట్ కార్పోరేట్ విద్యాసంస్థల ప్రచారాలు...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 21 (ప్రజా గొంతుక):రంగురంగుల కరపత్రాలతో ప్రచారాలు నిర్వహిన్నారని మల్దకల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పిడిఎస్యు నడిగడ్డ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు - చాంద్



పాషా మాట్లాడుతూప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకోచ్చిన విద్యహక్కు చట్టాన్ని ప్రవేట్ కార్పోరేట్ విద్యసంస్థలు తుంగలోతొక్కి పేద బడుగు బలహీన వర్గాల నుంచి లక్షలలో దోపిడీ చేస్తున్నారు విద్యహక్కు చట్టం ప్రకారం ప్రవేట్ విద్యసంస్థలలో 25% ఉచిత విద్యను అందించడం లేదు. జీవో నెం 199 ప్రకారంఎలాంటి ప్రచారాలు ప్లెక్సీలు కరప్రతాలుఏర్పటు చేయకూడదని నిబందనలు ఉన్నప్పటికీ రాష్ట్ర వ్యాప్తంగా ప్రవేట్ కార్పోరేట్ విద్యసంస్థలు ఎన్నికలు తలపించేలా ఇంటింటికి తిరిగి డిస్కాంటో ల పేరుతో ప్రచారాలు నిర్వహిస్తున్నారు. స్థానిక విద్యాశాఖ అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెల్లిన ఫలితం లేదు.ఇప్పటికైన ప్రవైట్ కార్పోరేట్ విద్యసంస్థలపై చర్యలు తీసుకోక పోతే పిడిఎస్యు నడిగడ్డ విద్యార్థి సంఘం ఆద్వర్యం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో డిఇఓకార్యలయం ముట్టడిస్తామని హెచ్చరించారు.విద్యార్థుల తల్లిదండ్రులారా ఆలోచించండి ప్రవేట్ విద్య సంస్థల వారు చెప్పే మోసపూరిత మాటలు నమ్మి మోసపోకండి అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో

తిరుమల్ లడ్డు , సురేందర్ గౌడ్ , తిరుమలేష్ ,రాకేష్ లు పాల్గొన్నారు.

## శంషాబాద్‌లో తిరంగయాత్రకు విశేష స్పందన

## జవాన్ల త్యాగాలకు గౌరవంగా బీజేపీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ




రంగారెడ్డి, మే 21 (ప్రజా గొంతుక):భారత త్రివిధ దళాలు పాకిస్థాన్‌పై వీరపూరితంగా పోరాడి సాధించిన ఘన విజయాన్ని పురస్కరించుకొని, ఆ సైనికుల త్యాగాలకు సంఘీభావంగా బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం శంషాబాద్ మున్సిపాలిటీ కేంద్రంలో తిరంగ యాత్ర ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన బీజేపీ ప్రాంత సంఘటన మంత్రి శ్రీ చంద్రశేఖర్ జీ మాట్లాడుతూ"దేశాన్ని రక్షించేందుకు



ప్రాణాలను అర్పించిన జవాన్లు మన గర్వకారణం. వారి సేవలను మనం ఎప్పటికీ మరవలేం. ఈ తిరంగ యాత్ర ద్వారా వారి త్యాగాలకు గౌరవం తెలియజేస్తున్నాం" అని తెలిపారు.చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు శ్రీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ"జవాన్ల సంకల్పం, శౌర్యమే ఈ దేశ భద్రతకు ఆదారం. యువత దేశభక్తితో ముందుకు రావాల్సిన సమయం ఇది. ప్రతి ఒక్కరూ భారత త్రివిధ దళాల పట్ల గౌరవం కలిగి ఉండాలి" అని సూచించారు.బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సెవెళ్ల మహేందర్ మాట్లాడుతూ"యువతే దేశ భవిష్యత్. వారు జవాన్ల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తితో ముందడుగు వేయాలి. తిరంగ యాత్రలు యువతలో చైతన్యం తీసుకువస్తాయి" అని అన్నారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్ మాట్లాడుతూ,"గ్రామీణ, పట్టణ ప్రాంతాల నుంచి వేలాది మంది పాల్గొనడం వల్ల దేశభక్తి పట్ల ఉన్న ఆసక్తి స్పష్టమవుతోంది. ఈ కార్యక్రమం సైనికుల త్యాగాలను స్మరించుకునే మంచి వేదికగా నిలిచింది" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా ఉప అధ్యక్షులు నంద కిషోర్ గుప్తా,వివిధ సంఘాల నాయకులు, యువజన సంఘాలు, గ్రామీణ సంఘాలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆగ్రో రైతుసేవా కేంద్రం గండీడ్

గండీడ్ మే 21 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలో ఆగ్రోరైతు సేవా కేంద్రంలో జనుము జీలగా పచ్చిరొట్టె విత్తనాల రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏ ఓ రాంపాల్




మాట్లాడుతూజనుము విత్తనాలు 50 క్వింటాల్లు జీలుగ విత్తనాలు 40 క్వింటాళ్ల అందుబాటులో ఉన్నాయి.జనుము 40 కిలోల బస్త. 2510/- రూపాయలు.జీలుగా 30 కిలోల బస్తా 2140/- రూపాయలు అన్నారు. కార్యక్రమంలో. ఏవో రాంపాల్, పి ఎ సి ఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, వెన్నచెడ్ మాజీ సర్పంచ్ పుల్లారెడ్డి, పులిధర్ రెడ్డి, శరణప్ప, అగ్రోస్ నిర్వాహకులు శ్రీనయ్య మరియు సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు

## శాస్త్రీయ విద్యా విధానాన్ని

## అమలు చేయాలి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ విద్యార్థులకు శాస్త్రీయ విద్యా విధానాన్ని అమలు చేయాలని, తీసుకొచ్చిన నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని,మే 21 ఈరోజు నుండి 25 వరకు జరుగు జిల్లా క్లాసులు జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు మేడబోయిన మమత, జన విజ్ఞాన వేదిక




నాయకులు రమేష్ అన్నారు. బుధవారం రోజున చౌటుప్పల్ లోని చందన హైస్కూల్లో భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లాస్థాయి క్లాసులు మే 21 నుండి 25 వరకు జరుగుతున్నాయి ఈరోజు మొదటి క్లాసు శాస్త్రి ఆలోచన క్లాసును జన విజ్ఞాన వేదిక నాయకులు రమేష్ బోధించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ విద్యా విధానం కోసం పోరాడాలని, పాలక ప్రభుత్వాలు శాస్త్రీయ విద్యా విధానాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని, నూతన విద్యా విధానం అమలువైతే బడుగు బలహీన విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి నెలకొందని, అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఫెలోషిప్లను భర్తీ చేయాలని ఈ తరం విద్యార్థి యువకులపై ఉందని అదేవిధంగా చౌటుప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు సమాజ మార్పు కోసం, సంఘ విస్తరణ కోసం విద్యార్థుల ఆలోచనలను మార్చే విధంగా ఈ శిక్షణ తరగతులు ఎంతో తోడ్పాటు అందిస్తాయని వారు అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో పిఎన్ఎమ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వారు గోవర్ధన్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ లావుడియ రాజు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు జిల్లా సహాయ కార్యదర్శి తెగుళ్ల శ్రీనివాస్ ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె శివకుమార్, మాజీ జిల్లా నాయకులు తడక మోహన్, జిల్లా కమిటీ సభ్యులు పుట్టల ఉదయ్ మైసొల్ల నరేందర్, మాజీ మండల అధ్యక్షులు బిర్రె రాజు, పిఎన్ఎమ్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ, వరుణ్,నందు,శివ,కార్తీక్, మధు, తదితరులు పాల్గొన్నారు.....

## నూతన దంపతులకు ఆశీర్వాదం అందించిన

## మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్..

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి,( ప్రజా గొంతుక న్యూస్ ). 21 మే 2025.నూతన దంపతులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ ఆశీర్వదించారు.గురిజాల గ్రామనికి చెందిన గడ్డం నర్సింగమ్-జ్యోతి దంపతుల కుమార్తె జీవన-కార్తీక్ వివాహ వేడుక గీసుకొండ



మండలంలోని ఫంక్షన్ హాల్ లో జరుగగా వీరి వివాహ వేడుకకి వేహాజరైన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ నవ దంపతులను ఆశీర్వదించారు..ఈ కార్యక్రమంలో వీరి వెంట అమ్ము, కృష్ణ ,జనార్దన్ ,శ్రీను సంపత్, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ దంపతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### ఇంద్రమ్మ ఇండ్లలో స్థానం కల్పించాలి

వలిగొండ మే 21 ప్రజా గొంతుక ప్రతినిధి.మండల పరిధిలోని గోకారం గ్రామానికి చెందిన దివ్యాంగ దంపతులు గౌటి మల్లేష్ భార్య శ్రీ చంద్ర దంపతులు ఇద్దరు చెవిటి మూగ దివ్యాంగులు వీరిని ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని అంతే కాకుండా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్లల్లో స్థానం కల్పించాలని నిరుపేదలైన దివ్యాంగ దంపతులను అధికారులు గుర్తించి వారికి తగిన సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు అంతేకాకుండా మాకు ఎలాంటి భూమి ఆస్తులు లేవని



ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించి మా దివ్యాంగ దంపతులకు న్యాయం చేయాలని దివ్యాంగ దంపతులు కోరారు సొంత ఇల్లు కూలిపోవడంతో గత పది సంవత్సరాలుగా కిరాయి ఇంట్లో ఉంటూ జీవనం కొనసాగిస్తున్నామని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కూడా దరఖాస్తు చేశామని దివ్యాంగుల మనోవేదనను ఆలకించాలని కోరారు స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా సహాయ సహకారాలు అందించాలని దివ్యాంగ దంపతులు కోరారు

## మాకు న్యాయం చేయండి

### మా కుటుంబ సభ్యుల నుండి ప్రాణహాని ఉంది

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా నెన్నెల మండల కేంద్రానికి చెందిన సునార్కర్ లింగు, తన కూతురు స్వరూపతో కలిసి మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రెస్ క్లబ్ లో విలేకరుల పత్రిక




సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లింగు (లింగవ్వ) మాట్లాడుతూ నా భర్త శంకర్ తన చిన్న భార్య కుమారుడు ప్రేమ్ కుమార్ నా పేరు మీద ఉన్న నెన్నెల శివారులో గల సర్వే నంబర్ 671లో గల రెండు ఎకరాల భూమిని ఆక్రమించి నన్ను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా కూతురు స్వరూప మాట్లాడుతూ మా చిన్నమ్మ కొడుకు మా అమ్మను ఇంటినుండి గెంటివేసి మా అమ్మ పేరు మీద ఉన్న భూమిని ఆక్రమించి ఆ భూమి స్థలానికి వస్తే చంపేస్తానని వేధింపులకు గురి చేస్తున్నాడని ఈ విషయం పై సంబందిత అధికారులు చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం దళిత సంఘాల మహిళ నాయకురాలు మద్దెల భవాని మాట్లాడుతూ మహిళలకు ఎలాంటి రక్షణ లేదని ప్రేమ్ కుమార్ లింగు పేరుమీద ఉన్న భూమి ఆక్రమించి తన పెద్దమ్మ అయిన లింగు ని ఇంటి నుండి వెల్లగొట్టడాన్ని దళిత మహిళ సంఘాల తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. సంబందిత అధికారులు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

నూతన దంపతులను ఆశీర్వదించిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మొగిలి కట్ రెడ్డి గారు నెక్కొండ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ ఉపాధ్యక్షుడు భూక్య భాస్కర్ చెన్నారావుపేట మండలం యూత్ అధ్యక్షుడు బండి హరీష్.వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 21 మే 2025.





## మంచిర్యాల జిల్లా ఆర్ ఎం పి .పి ఎం పి
## నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా ఆర్ఎంపి పి.ఎం.పి కమిటి ని పట్టణంలోని ఆర్ ఎస్ ఎస్ కన్వెన్షన్ హాల్ లో మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులుగా బొద్దుల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా చుంచు శంకర్ వర్మ కోశాధికారి బైరి శ్రీనివాస్ ఎన్నిక కోవడం జరిగిందని ముఖ్య సలహా దారులు నూతి ధనుంజయ మీడియాకు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ టి ప్రకాష్ రావు అన్ని మండల ఆయక్షులు ప్రధాన కార్యదర్శిలు కోశాధికారులు ఆర్ ఎం పి లు బారి సంఖ్యలో పాల్గొన్నారు



## అంగన్వాడి కేంద్రాలలో చదువు
## ప్రీస్కూల్ పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు...
## ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి..

ప్రజా గొంతుక న్యూస్( జమ్మికుంట ప్రతినిధి) రాజు యాదవ్జమ్మికుంట మండల కేంద్రంలోని కోరపల్లి గ్రామంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి ఆధ్వర్యంలో బుధవారం అంగన్వాడి బడి బాటను, ఇంటింటి తిరుగుతూ ప్రారంభించారు. అనంతరం ఐసిడిఎస్ సూపర్వైజర్ జి రమాదేవి, ఎన్జీవో నితీష్ మాట్లాడుతూ.. అంగన్వాడి కేంద్రాలు ప్రీస్కూల్ పిల్లలకు, తల్లులకు వరాలుగా మారాయని, అంగన్వాడీ కేంద్రాల్లో చదువు ప్రీస్కూల్ పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తల్లిదండ్రులకు వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా శిశు సంరక్షణలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలను మరింత పటిష్టం చేసిందని, లబ్ధిదారులకు పౌష్టికాహారమైన పాలు, గ్రుడ్లు, బాలామృతం, కురుకురే ల వంటి నాణ్యమైన పదార్థాలను అందిస్తూ, రెండున్నర సంవత్సరాల వయసు కలిగిన పిల్లల నుండి ఆరు సంవత్సరాలు కలిగిన పిల్లలకు ఆటపాటలతో కూడిన, చదువును నేర్పిస్తూ, అలనా పాలన కేంద్రాలుగా వర్ధిల్లుతూ, ప్రశంసలు పొందుతున్న అంగన్వాడి కేంద్రాలకు పంపించి జ్ఞానవంతులుగా తయారు చేయడానికి తల్లిదండ్రులుగా మీ వంతు పాత్ర పోషించాలన్నారు. ఈ అంగన్వాడి బడిబాటలో ఐసిడిఎస్ సెక్టర్ సూపర్వైజర్ రమాదేవి, అంగన్వాడి టీచర్లు భాగ్య, రమ, తిరుమల, రజిత, ప్రీ స్కూల్ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## గ్రామ స్వరాజ్య స్థాపకుడు నవ
## భారత నిర్మాత రాజీవ్ గాంధీ
### - మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్.

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 21 మే 2025.దేశ సౌభ్రతృత్వం కాపాడడం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన మహనీయుడు గ్రామ స్వరాజ్య స్థాపకుడు నవ భారత నిర్మాత స్వర్గీయ ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ అన్నారు..భారత ప్రధాని దివంగత స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి వర్ధంతిని పురస్కరించుకుని చెన్నారావు పేట కాంగ్రెస్ కార్యాలయంలో స్వర్గీయ ప్రధాని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీ రంగాన్ని భారతదేశానికి పరిచయం చేసి విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని అన్నారు. కంప్యూటర్ రంగాన్ని మన దేశానికి పరిచయం చేసి ఎంతో మంది విద్యార్థులు సాంకేతిక విద్యను నేర్చుకునేలా చేసింది రాజీవ్ గాంధీనే అని గుర్తు చేసారు. గ్రామాల అభివృద్ధికి రాజీవ్ గాంధీ ఎంతగానో కృషి చేశారని,ఐటీ రంగంలో నేడు ఇండియా అగ్రగామిగ ఉందంటే అది రాజీవ్ గాంధీ కృషి ఫలితమేనని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్ళపెల్లి నర్సయ్య గౌడ్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి ,కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మధు సుధన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు నన్నెబొయిన రమేష్ యాదవ్ ,ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు అమీరొద్దీన్, శ్రీనివాస్ రెడ్డి, జయేందర్ రెడ్డి, మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బండి పద్మ, మాజీ ఎంపిటిసి ఈర్యా నాయక్, చేవ్వ వెంకన్న, వీరా రెడ్డి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుపతి రెడ్డి, నర్సు నాయక్ ,నర్సింహ నాయక్, రమేష్ బీసీ సెల్ మండల ఉపాధ్యక్షుడు ఆకుల అశోక్, మైనారిటీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి షేక్ ఫయజ్, కందిక సునీల్ వాలియ నాయక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి భూ సర్వే పైలట్
## ప్రాజెక్ట్ అవగాహన సదస్సు



గండీడ్ మే 21 ప్రజా గొంతుక న్యూస్మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలోనిభూ భారతి – భూ సర్వే పైలట్ ప్రాజెక్ట్ కార్యక్రమం లో భాగంగా అవగాహన సదస్సు సాలర్ నగర్ గ్రామం గండీడ్ మండలం లో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా అడిషనల్ కలెక్టర్ మోహన్ రావ్ ఇంచార్జి తహసీల్దార్ మాధవి, ఎంపీడీవో దేవన్న, కిషన్ రావ్ ఏడి సర్వే మరియు వారి సర్వే టీం, ఏ ఓ అగ్రికల్చర్ రాంపాల్, ఏ పి ఎం బాలకృష్ణ,టి పి సి సి నర్సింహా రావ్, గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, మండల వివిధ పార్టీ ల నాయకులు, మరియు సాలర్ నగర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.....



## ఘనంగా విమలదేవి
## జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక శేరిలింగంపల్లిహైదర్ నగర్ కాంగ్రేస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు విమల దేవి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.బుధవారం ఆమె పుట్టినరోజు సందర్భంగా శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ, స్థానిక డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ లు తమ కార్యాలయాలలో శాలువా కప్పి సన్మానించి మాట్లాడుతూ కష్టపడి పని చేసే స్వభావం గల నాయకురాలు విమల అని,ప్రజా సేవకురాలు అని కొనియాడి శు భాకాంక్షలు తెలిపారు.అనంతరం మహిళా నాయకులు, సన్నిహితులు,బంధువులు కేక్ కట్ చేపించి నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో వెలగాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో కార్యకర్తలు మహిళలు స్థానికులు పాల్గొన్నారు.



## పెరుమాండ్ల ఆంజనేయస్వామి
## జయంతోత్సవాలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ హనుమాన్ జయంతోత్సవాలను పురస్కరించుకొని తేదీ 21 మే 2025 రోజున శ్రీ పెరుమాండ్ల ఆంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడమైనది. గణపతి పూజ స్వస్తి వాచనం నవగ్రహ మంటపారాధన మరియు ధ్వజారోహణ కార్యక్రమం దేవస్థాన కమిటీ అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి పోలోజు శ్రీనివాస్ చారి గౌరవ అధ్యక్షులు గోశిక బిక్షపతి కోశాధికారి పోలోజు సూర్య శ్రీనివాస్ చారి దేవస్థాన ప్రహరీ నిర్మాణ దాతలు మూల సుధీర్, డాక్టర్ శ్వేతా ప్రియాంక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు, అనంతరం ధ్వజారోహణ కార్యక్రమంమరియు హనుమాన్ యజ్ఞ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కొలను రామదాసు దోర్నాల పద్మ ఋషి ఎం ఎం బాలరాజు రుద్ర యాదగిరి మేండే మల్లేష్ కర్నాటి జనార్ధన్ గుర్రం బాలరాజు ఎక్కడ దేవి శివకుమార్ సుంకి రవి లావణ్య , సూర భూమేష్ ముత్యాల భూపాల్ రెడ్డి ముత్యాల లక్ష్మారెడ్డి ముత్యాల మోహన్ రెడ్డి బోడిగే బాలకృష్ణ దండా అరుణ్ కుమార్ పోలోజు శ్రీధర్ బాబు దేప రాజు రుద్ర యాదగిరి భోగ వెంకటేశం కవిత, వనం పాండు గజ్జల లక్ష్మణ్ గౌడ్ పాల్గొన్నారు. తర్వాత శ్రీ భావన ఋషి కళానికేతన్ ఆధ్వర్యంలో భజన కార్యక్రమం

## పిడుగు పడి పాడిగేదే మృతి.



వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 21 మే 2025.వరంగల్ జిల్లా: నెక్కొండ మండలం అమీన్ పేట గ్రామ శివారులో పిడుగు పడగా చిలుకూరి సారమ్మ అనే రైతుకు చెందిన పాడి గేద మృతి చెందినది.



## ఘనంగా లక్ష నాగవల్లి దళార్చన

ప్రజా గొంతుక న్యూస్,(మే21) సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ హనుమ జయంతి పంచాహ్నిక ఉత్సవములలో బాగంగా 4 వ రోజు బుధవారం వేద పండితులు ధరూరి రామానుజాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా లక్ష నాగవల్లి దళార్చన(తమలపాకులతో )నిర్వహించారు. శ్రీ భక్తాంజనేయ స్వామి వారికి తెల్లవారుజామునే ప్రత్యేక అభిషేకం నిర్వహించారు.స్వామి వారికి 11 పర్యాయాలు వేద పండితులు సామూహిక శ్రీరామ సహస్ర నామాలు పటిస్తూ లక్ష తమలపాకులతో స్వామికి పూజలు నిర్వహించారు.హనుమ జయంతి వేడుకల సందర్భంగా ధరూరి శ్రీనాథచార్యుల ఆధ్వర్యంలో సుందరకాండ పారాయణం నిర్వహించారు. దేవాలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ కొత్త ఆంజనేయులు మాట్లాడుతూ శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఐదు రోజులపాటు జరుగు హనుమాన్ జయంతి వేడుకలలో బాగంగా గురువారం 5 వ రోజు హనుమ జయంతి సందర్భంగా తెల్లవారుజామున 3 గంటల నుండి భానుపురి హనుమాన్ చాలీసా భక్త బృందం, హనుమత్ దీక్ష భక్త బృందం, హనుమాన్ చాలీసా పారాయణ భక్త బృందం చే 108 పర్యాయములు హనుమాన్ చాలీసా పారాయణం, స్వామివారికి నిత్య ఆరాధన, ప్రత్యేక సుగంధ పరిమళ ద్రవ్యాలతో అభిషేకం, నాగవల్లి దళార్చన, వెండి తమలపాకులతో అర్చన,స్వామికి ప్రత్యేక అలంకరణ నిర్వహించి పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించబడుననీ తెలిపారు. తదుపరి ఆరగింపు, మంగళా శాసనం, తీర్థప్రసాద వినియోగంతో పాటు భక్తులందరికీ అన్నప్రసాద వితరణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వాహణాధికారి ఎం.పీ లక్ష్మణరావు, దరూరీ శ్రీధరాచార్యులు, ధరూరి పవన్ కుమార చార్యులు దరూరి కార్తీకా చార్యులు, ధరూరి సంతోష్ కుమార్ ఆచార్యులు,మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉప్పల లలిత మాజీ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు వెంపటి సురేష్, పబ్బా ప్రకాష్, పబ్బా రామమూర్తి, పురం నాగరాజు, దేవేంద్ర చారి, తౌనుకునూరి వెంకటేశ్వర్లు, గజ్జి కృష్ణయ్య, గుండా గోపికృష్ణ, నోముల శ్రీనివాస్, శ్రీరంగం రాము,కొత్త రజిని, పబ్బా ప్రమీల,నోముల విమల, కక్కిరేణి పద్మ, పబ్బా జయప్రద,పోతుగంటి సునీత,పబ్బా సంధ్య, తెడ్ల పల్లవి, బచ్చు నీరజ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కుట్ర
### - మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.



వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 21 మే 2025. తెలంగాణ రైతా%శీ%గానికి వరప్రదాయని కాళేశ్వరం ప్రాజెక్ట్ అనీ,కాంగ్రెస్ – బిజెపిల కుట్రలను చేదిస్తూ అనుభవజ్ఞులైన నిపుణులచే రూపొందించిన సమగ్ర నివేదికను నేడు బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల ముందు,రైతాంగ%శీ% ముందు ఉంచుతుందని,మేధావులు,విద్యావంతులు, బుద్ధి జీవులు, ప్రజలు రైతన్నలు,యువత ఈ నివేదికను చదివి వాస్తవ పరిస్థితిని అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం. కాళేశ్వరం ప్రాజెక్టులో ఒక్క పిల్లర్ డామేజ్ జరిగితే రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారం, దుర్నీతి రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని,ఇటీవల జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వచ్చిన ఆదరణను చూసి సభ కోసం లక్షలాదిగా తరలివచ్చిన యువత, రైతాంగాన్ని చూసి ఓర్వలేక వారిని కేసీఆర్ గారి నుండి దూరం చేసే కుట్రలో భాగంగా ఈ దుష్ప్రచారానికి తెర లేపారని,కాళేశ్వరం విచారణలో పిసిఘోష్ కమిషన్ గడువు ముగిసిందని ప్రకటించిన, కుట్రపూరితంగా ,తిరిగి రెండు నెలలు పెంచి వెంటనే గడియాల్లో నిర్ణయం తీసుకుని కేసీఆర్ గారికి,హరీష్ రావు గారికి నోటీసులు పంపించడం ఈ కుట్రలో భాగమేనని, తెలంగాణ ప్రజలు తెలంగాణ రైతాంగం మేధావులు ఆలోచించాలని తెలియజేస్తున్నాం.

## దేశం కోసం ఎనలేని సేవలు చేసిన
## వ్యక్తి రాజీవ్ గాంధీ..

ఆయన విగ్రహానికి. పూలమాలలు వేసి నివాళులర్పించిన ప్రణవ్ బాబు



ప్రజా గొంతుక న్యూస్( జమ్మికుంట ప్రతినిధి) రాజు యాదవ్దేశం కోసం ప్రాణాలు అర్పించిన గొప్పనేత రాజీవ్ గాంధీ అని,దేశం కోసం వారి చేసిన సేవలు మరువలేనివని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్



అన్నారు.బుధవారం రోజున రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని బస్ డిపో క్రాస్ వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ప్రణవ్.అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో నూతన విద్యా విధానాన్ని తీసుకువచ్చి అందరికీ విద్యను అందించారని,జవహర్ నవోదయ విద్యాలయాలను ప్రారంభించి ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్యను అందించేలా కృషి చేశారని,ఇప్పటికీ టెక్నాలజీ వ్యవస్థ ముందుకు పోతుంది అంటే అది రాజీవ్ గాంధీ తీసుకున్న కృషి అని అన్నారు.దేశంలోని పరిశ్రమలకు రాయితీలను కల్పించి అనేక సంస్కరణలను తీసుకువచ్చారని అన్నారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పత్తి కృష్ణారెడ్డి,హుజురాబాద్ టౌన్,మండల అధ్యక్షులు తిరుపతి,కిరణ్,హుజురాబాద్ టౌన్,మండల మహిళా అధ్యక్షురాలు పుల్ల రాధ,పుష్పలత,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేశ్వరి–స్వామి రెడ్డి, డైరెక్టర్లు,హనుమాన్ దేవాలయ చైర్మెన్ శంకర్,డైరెక్టర్లు,మాజీ మున్సిపల్ చైర్మన్ విజయ్,చెల్పూర్ మాజీ సర్పంచ్ మహేందర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సొల్లు బాబు,దశరథం,ఎస్సీ సెల్ అధ్యక్షుడు రవీందర్, సోషల్ మీడియా ఇంచార్జి రాజు,యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట మే 21 :హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి వేడుకలు మండల పార్టీ అధ్యక్షులు బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవానికి ఆజ్యం పోసి,కంప్యూటర్ యుగానికి నాంది పలికిన మహనీయుడు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని దూరదృష్టితో సైన్స్ అండ్ టెక్నాలజీ అభివృద్ధి ఆర్థిక వ్యవస్థను సరళీకృతం చేయడం, పంచాయతీరాజ్ వ్యవస్థ పటిష్టం చేయడం వంటి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారని అతి చిన్న వయసులో ప్రధాని పీఠాన్ని అధిరోహించి దేశ భవిష్యత్తును నాడు నాటిన మొక్కలు నేడు వృక్షాలై ఫలాలు అందిస్తున్నాయని గుర్తు చేశారు నేడు రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు శానం కుమారస్వామి, మారేపల్లి కట్టయ్య రమేష్ రాజేందర్, మార్కండేయ, రంగబాబు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల భద్రత దృష్ట్య ఆకస్మిక తనిఖీలు చేసిన మేడిపల్లి పోలీసులు..

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతి 21 మే 2025మేడిపల్లి మండలం పరిధిలో ఉన్నప్రజల భద్రతను, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మేడిపల్లి సీఐ గోవిందరెడ్డి ఆధ్వర్యంలో (బీడీ టీమ్) బాంబు డిస్పోజల్ టీం డాగ్ తో కలిపి, పోలీస్ సిబ్బంది, ప్రజలు రద్దీగా ఉండే హెూటల్స్ షాపింగ్ మాల్స్,( బాబాయ్ హెూటల్, సిఎస్ బ్రదర్స్ షాపింగ్ మాల్, కేఎల్ఎం షాపింగ్ మాల్, ఉప్పల్ డిపో) పరిసర ప్రాంతాలను అనుమానాస్పద వ్యక్తులను, అనుమానాస్పద వస్తువులను పూర్తిగా తనిఖీలు చేయడం జరిగింది.ఈ సందర్భంగా మేడిపల్లి సీఐ గోవిందరెడ్డి ప్రజలకు సూచనలు చేస్తూ ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు సంచరించి నట్లయితే అనుమానాస్పద వస్తువులు ఉన్నట్లయితే , వేరువేరు రాష్ట్రాలకు సంబంధించిన వ్యక్తులు , చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే పోలీసు వారిని డయల్ 100కు కాల్ చేసి సంప్రదించగలరని అన్నారు.



# రెండు రోజుల్లో సమస్యనుపరిష్కరిస్తాం.. హైడ్రా కమిషనర్ రంగనాథ్

మేడిపల్లి మండలంప్రజా గొంతుక ప్రతినిధి 21 మే 2025 మేడిపల్లి మండలంలోని బోడుప్పల్ ,పిర్జాది గూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సంబంధిత అధికారులతో కలిసి హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటించారు. ఫిర్యాదుదారుల నుండి వచ్చిన సమస్యలను పరిశీలించారు. అనంతరం పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సర్వే నెంబర్ వన్ లో వచ్చిన ఫిర్యాదులతో ఆ ప్రాంతంలో పరిశీలించారు. మైనార్టీ గ్రేవ్ యార్డులో ఎలా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని స్థానిక అధికారులను ప్రశ్నించారు .ఈ విషయమై రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని బాధితులకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో హైడ్రా అధికారులు, స్థానిక రెవెన్యూ అధికారులు ,బాధితులు తదితరులు పాల్గొన్నారు

# 108 అంబులెన్స్ లో ప్రసవం



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుపురిటి నొప్పులతో బాధపడుతున్న మహిళా 108 అంబులెన్స్ లో ప్రసవించిన ఘటన మధిర మండలంలో జరిగింది.మధిర మండలం మహాదేవాపురం గ్రామానికి చెందిన పి.స్రవంతి (23) పురిటి నొప్పులు రావడంతో హుటాహుటిన మధిర ప్రభుత్వ హాస్పిటల్ కి తీసుకురావడం జరిగింది.అక్కడ ఆమెను పరీక్షించిన డాక్టర్ ఖమ్మం వెళ్లాలి అని 108 కి కాల్ చేసి ఖమ్మం కి పంపించారు. 108 లో ఖమ్మం వెళ్తుండగా బోనకల్ దగ్గరలో నొప్పులు ఎక్కవ కావడంతో అంబులెన్స్ సిబ్బంది అంబులెన్స్ పక్కన పెట్టి108 ఈ యం టీ రామయ్య పైలట్ మణికుమార్ ఆశ వర్కర్ సహాయంతో డెలివరీ చేయగా స్రవంతి ఆడపిల్లకు జన్మనిచ్చింది తల్లి బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉన్నారు. ప్రసవం అనంతరం స్రవంతిని మధిర ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారుగర్భిణీకి సుఖప్రసవం చేసిన 108 అంబులెన్స్ సిబ్బంది ఈ యం టీ రామయ్య పైలట్ మణికుమార్ ని స్రవంతి కుటుంబ సభ్యులు అభినందించారు.

# చేబ్రోలు పెస్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ ను ప్రారంభించిన మల్లు నందిని విక్రమార్క



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు చేబ్రోలు ఏజెన్సీస్ (ఫెర్టిలైజర్ అండ్ ఫెస్ట్ సైడ్స్) ను బోనకల్ మండలం జానకిపురం గ్రామం నందు గౌరవ ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి మల్లు నందిని విక్రమార్క ప్రారంభించారు. ముందుగా చేబ్రోలు దంపతులు నందిని విక్రమార్క కి ఘన స్వాగతం పలికారు తదుపరి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేబ్రోలు ఆగ్రో ఏజెన్సీ అధినేత చేబ్రోలు వెంకటేశ్వర్లు మరియు చేబ్రోలు రమ వివిధ హెూదాల్లో ఉన్న జిల్లా మండల కాంగ్రెస్ నాయకులు మరియు గ్రామ ప్రజలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మాజీ ఎంపీటీసీ కర్లకుంట ముత్తయ్యను పరామర్శించిన నందిని విక్రమార్క అనంతరం అదే గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు కార్లకుంట ముత్తయ్య ను పరామర్శించి వారి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు వారి కుటుంబాన్ని ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ బాబు ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు మాజీ జడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు జానకిపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాళ్ల లాజర్ బాబు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్దలు పాల్గొన్నారు.




# టీఎస్ ఆర్ జె సి ఫలితాల్లో రాష్ట్ర స్థాయి ర్యాంకులతో త్రివేణి అగ్రస్థానం

ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం టీఎస్ ఆర్ జె సి ఫలితాల్లో ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారు. ఈ ఫలితాల్లో షాహిస్తా 117 మార్కులతో రాష్ట్ర స్థాయి 26 వ ర్యాంక్, దీప్తి 104 మార్కులతో 43 వ ర్యాంక్ , హమ్సిక 111మార్కులతో 44 వ ర్యాంక్, విష్ణు 104 మార్కులతో 139వ ర్యాంక్, మాన్విత 93మార్కులతో 313 వ ర్యాంక్ సాధించారు.ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అభినందించారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కేవలం ఎస్ఎస్సి ఫలితాల్లోనే కాదు ఏ పోటీ పరీక్షల్లో అయినా త్రివేణి విద్యార్థులు ముందంజలోనే ఉంటారని, ఇది ప్రతి రిజల్ట్స్ లో త్రివేణి విద్యార్థులు విజయదుందుభి మోగిస్తూ నిరూపిస్తున్నారు అని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్

మేడ్చల్ నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి 21 మే 2025 మేడ్చల్ నియోజకవర్గం లోని జరిగిన వివిధ వివాహాలకు టి పి సి సి ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రస్ యాదవ్ నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మండల కాంగ్రెస్ నాయకులు వివిధ పుర ప్రముఖులు పాల్గొనడం జరిగినది



# రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి...



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 21 (ప్రజా గొంతుక): నవ భారత నిర్మాత భారతరత్న దివంగత మాజీ ప్రధాని రాజీవ గాంధీ ని భారతదేశ సేవలను కొనియార్డుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డా.. కౌసర్ బేగ్ మాట్లాడుతూ భారతదేశ సాంకేతిక అభివృద్ధి ఆధ్యుడు పరిపాలనలో సంస్కరణలు తెచ్చిన నాయకుడు రాజీవ్ గాంధీ అన్నారు. అలాగే దేశ సౌభ్రాతత్వం కాపాడడం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన మహనీయులు వారి స్ఫూర్తిగా నేడు తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సారాధ్యంలో అభివృద్ధి జరుగుతుం దని ఆయన తెలియపరిచారు. మరియు ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఉద్యోగాలు,నిరుద్యోగ,యువకులకు,యువ వికాసం,ఇందిరమ్మ ఇండ్లు,సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు సర్వీసు,రైతులకు రుణమాఫీ, ఆరోగ్యశ్రీ, మహిళలకు లక్ష అధికారులుగావంటి ఎన్నో పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా తెలియపరిచారు.

# నేలకొండపల్లి సెంటర్లో స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ 34వర్ధంతి



ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాంధీ పదం కన్వీనర్ శ్రీ రెడ్డి మల్ల బాబు రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది అనంతరం రాజీవ్ గాంధీ చిత్రపటానికి నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ వెన్నుపూసల సీతారాములు బాబు రెడ్డి గారుపూలమాలవేసి నివాళులర్పించి కొబ్బరికాయలు కొట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు బొందయ్య మాజీ సర్పంచ్ రాయపూడి నవీన్ గారుమామిడి వెంకన్న వంగవీటి నాగేశ్వరావు దోసపాటి శేఖర్ గారుజక్రిపోతుల సత్యనారాయణ కుక్కల హనుమంతరావు మైస.శంకర్ సుభాన్ జంగం లక్ష్మీనారాయణ బీసీ సెల్ అధ్యక్షుడు గుడు బోయిన వెంకటేశ్వర్లు మైనార్టీ సెల్ అధ్యక్షుడు కాజామీయా ఐ ఎన్ టి యు సి %×% నేలకొండపల్లి మండల అధ్యక్షుడు గోపి ఉపేందర్ రావు ఐ ఎన్ టి యు సి పట్టణ కార్యదర్శి కొండ ఉపేందర్ కుక్కల నరేష్ కైలాసపువెంకటేశ్వర్లు నవత బ్రహ్మం చిట్టెం శెట్టి వెంకటేశ్వర్లుసామర్ల కోటేశ్వరరావు చింతల లక్ష్మీనారాయణ కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బాబు రెడ్డి గారు మాట్లాడుతూ సాంకేతిక విప్లవం ద్వారా భారతదేశాన్ని ప్రపంచ దేశాలతో పోటీ పడే విధంగా పునాదులు వేసిన మాజీ భారత ప్రధాని శ్రీ స్వర్గీయ రాజీవ్ గాంధీ అదే విధంగా ఐటీ రంగాన్ని ప్రపంచానికి తెలియజేసిన వ్యక్తి రాజీవ్ గాంధీ అని చెప్పడం జరిగింది




# అక్రమ నిర్మాణాలపై కొరడా విధిస్తున్న ..హైడ్రా ..

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి 21 మే 2025 మేడ్చల్ జిల్లా మేడి పల్లి మండలంలోని వరంగల్ హైవే అనుకోని ఉన్న సేజ్ పాఠశాల యాజమాన్యం రా కాలనీ ఆక్రమించుకొని అక్రమ నిర్మాణం చేపట్టడం జరిగినది .ఈ విషయమై కాలనీవాసులు గత 15 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నారు.ఈ విషయం కొరకు హైడ్రా అధికారులనుసంప్రదించగా వెంటనే స్పందించిన హైడ్రాధికారులు అక్రమంగా నిర్మించినటువంటిసేజి స్కూల్ గోడలను తొలగించడం జరుగుతున్నది .ఈ సందర్భంగా అక్రమ నిర్మాణం తొలగించడం పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం తెలియజేశారు.

# కామ్రేడ్ జలగం జనార్ధన్ (జెన్ను) స్ఫూర్తితో ప్రజా పోరాటాలను చేస్తాం


## ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య కామ్రేడ్ జెన్ను సార్ కాంస్య విగ్రహావిష్కరణ



ప్రజా గొంతుక న్యూస్,(మే21) సూర్యాపేట: కామ్రేడ్ జలగం జనార్ధన్ (జెన్ను) సార్ నాలుగవ వర్ధంతి సందర్భంగా ఖమ్మం రోడ్డు చంద్ర పుల్లారెడ్డి నగర్ లో తన విగ్రహాన్ని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య బుధవారం ఆవిష్కరించారు. అనంతరం సంస్మరణ సభలో వారు మాట్లాడుతూ కామ్రేడ్ జెన్ను ఉమ్మడి నల్లగొండ జిల్లాలో విప్లవ స్ఫూర్తి కి నిలువెత్తు నిదర్శనమని అన్నారు. ఆయన ఆలోచనలు ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్ళుతూ ఆయన స్ఫూర్తితో ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు ఈ జిల్లాలో సిపిఐ ఎంఎల్



సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ చేస్తుందని అన్నారు. దేశంలో మోడీ ఫాసిస్ట్ విధానాలతో ప్రశ్నించే ప్రతి ఒక్కరిని చిత్రహింసలకు గురి చేస్తూ ఎన్కౌంటర్లు చేస్తూ రాజ్య హింసను కొనసాగిస్తున్నారు ఆ క్రమంలోనే మావోయిస్టులను, వారితోపాటు అమాయక గిరిజనులను పిట్టల్లాగా కాల్చి చంపుతున్నారని అన్నారు శాంతి చర్చలు చేద్దామని మేధావులు అన్ని రాజకీయ వర్గాలు ముందుకు వచ్చిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తన ఆటవిక న్యాయాన్ని కొనసాగిస్తుంది ఆ క్రమంలోని ఈరోజు మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు నంబాల కేశవరావుతోపాటు 27 మంది నక్సల్స్ పేరుతో దారుణంగా కాల్చంపారు మా పార్టీ తరపున ఎన్కౌంటర్ను ఖండిస్తూ వారికి విప్లవ జేజేలు తెలియజేస్తున్నామని అన్నారు ఇకనైనా కేంద్ర ప్రభుత్వం ఎన్కౌంటర్లు ఆపి చర్చ జరపాలని డిమాండ్ చేశారు అదేవిధంగా కామ్రేడ్ జున్ను నేటి తరానికి ఒక మార్గదర్శిని ఆయన పోరాటాలు పేద ప్రజల కోసం తను చేసిన త్యాగాలు మరువలేనివని అన్నారు శత్రువులు పోలీసులు ఎన్ని నిర్బంధాలు ప్రయోగించిన భయపడకుండా తన ఆఖరి శ్వాస వరకు పేద ప్రజల పక్షాన పోరాడిన విప్లవ దీశాలని అన్నారు ఈ జిల్లాలో ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ప్రజల కోసం అలుపెరుగని పోరాటాలు చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మోసలైన్ సూర్యాపేట జిల్లా ఇన్చార్జి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోకినపల్లి వెంకటేశ్వరరావు, సూర్యాపేట జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్, పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, పార్టీ జిల్లా నాయకులు పేర్ల నాగన్న,, గొడ్డలి నరసన్న, వాసా పల్లయ్య, పిఓడబ్ల్యూ జిల్లా సహాయ కార్యదర్శి సూరం రేణుక, ఉపాధ్యక్షురాలు సంతోషి జిల్లా నాయకులు ఐతరాజు పద్మ పార్టీ డివిజన్ నాయకులు సయ్యద్ ,ఐఎఫ్ టియు జిల్లా అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, వీరబాబు కట్టా రమేష్, గొడ్డలి లింగన్న, తదితరులు పాల్గొన్నారు



## బాల్య స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన స్నేహితులు

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్: తమతో చదివిన చిన్ననాటి మిత్రుడు అనారోగ్యంతో అకాల మృతి చెందాడన్న విషయం తెలిసి చలించిపోయారు ఎలాగైనా స్నేహితుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించుకుని బృందంగా ఏర్పడి చేయి చేయి కలిపి చేతనైనంత సాయాన్ని చేయాలని నిర్ణయించారు ఈ మేరకు నగదును సేకరించిన మొత్తాన్ని మిత్రుడి తల్లిదండ్రులకు అందజేశారు వివరాల్లోకి వెళ్తే వేలేరు మండలంలోని మల్లి కుదుర్ల గ్రామానికి చెందిన గుజ్జుల సంపత్ రెడ్డి ఇటీవల మృతి చెందాడు పదో తరగతి 2008సం చెందిన బాల్య మిత్రులంతా కలిసి మృతుని కుటుంబానికి సాయం చేయాలనే సంకల్పంతో పదివేలు సేకరించారు నగదును మంగళవారం రోజున స్నేహితుని తల్లిదండ్రులకు అందజేశారు ఇందులో బాల్య మిత్రుల బృందం షేక్ ఫరీద్, అనిల్ ,నాగరాజు,సతీష్ ,తదితర మిత్రులు ఉన్నారు..

# పేదలందరికీ ఇండ్లు,ఇండ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలి

ప్రజా గొంతుక మే 21 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధిములకలపల్లి:అర్హులైన ప్రజలందరికీ నిండు ఇండ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం మండల పరిధిలోని మాదారం గ్రామంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మండల సదస్సు లో ఆయన పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఇండ్ల స్థలాలు లేని అనేక మంది పేద ప్రజలు ఇండ్ల లేక అద్దె ఇండ్ల లో జీవనం గడుపుతున్నారని,అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలు వచ్చేవరకు ప్రభుత్వంపై పోరాలు నిర్వహించాలన్నారు.సిపిఎం పార్టీ నిర్వహించిన పోరాటాల ఫలితంగా గత ప్రభుత్వం దిగివచ్చి పోడు సాగు దారులకు హక్కు పత్రాలు ఇచ్చిందన్నారు.కొంత మంది పోడు సాగు దారులకు అధికారుల తప్పిదం కారణం హక్కు పత్రాలు రాలేదని హక్కు పత్రాలు రాని సాగు ఉన్న పోడు భూములకు వెంటనే హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.సాగు లో ఉన్న పోడు భూములకు హక్కు పత్రాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.2 లక్షల పైబడి ఉన్న రైతులందరికి రైతు రుణాలు వెంటనే మాఫీ చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల ఎంపిక రాజకీయాల జోక్యం లేకుండా నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసి అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా డబ్బులు లబ్ధిదారుల ఖాతాలో వేంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు.నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకు అతీతంగా యువత కు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా పేద యువతకు లబ్ధి చేకుర్చాలని యువత కు ఉపాధి కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు కనకయ్య,అన్నవరపు సత్యనారాయణ,తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొండబోయిన వెంకటేశ్వర్లు,సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు,పాల్వంచ మండల కార్యదర్శి పాకాల వెంకటరావు,మాలోత్ రావుజా,ఊకంటి రవికుమార్, నిమ్మల మధు,అమల,బుక్య శ్రీదేవి,వరుస శ్రీరాములు,లక్ష్మీ నరసయ్య,గడ్డం వెంకటేశ్వర్లు,కుంజా రామ్మూర్తి,గోగ్గల ఆదినారాయణ,చనగాని వినోదు,గణప సత్యం మరియు రమణ తదితరులు పాల్గొన్నారు.




# సాంకేతిక విప్లవానికి నాంది రాజీవ్ గాంధీ.

### ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు




ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధిమే 21)దేశానికి సాంకేతికతను తీసుకుని వచ్చి ప్రపంచంలో టెక్నాలజీ విప్లవంలో భారత్ ను నిలిపింది రాజీవ్ గాంధీనేనని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. బుధవారం మెదక్ పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ వర్ధంతి ని పురస్కరించుకుని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. దేశంలో పేదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ ఛైర్మన్ చంద్రపాల్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మేడి మధుసూదన్ రావు, తాజా మాజీ కౌన్సిలర్ లు లక్ష్మీనారాయణ, దుర్గ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగాధర్, ఉమర్, శంకర్, నాగిరెడ్డి, శ్రీనివాస్ చౌదరి, గాడి రమేష్, దేవుల, దాయర రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫిజ్ మొల్సాబ్, సలీమ్, స్వరూప, సూపి, ముజాంబిల్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## పరిపాలన విధానంలో సంస్కరణలు ప్రవేశపెట్టిన గొప్ప వ్యక్తి రాజీవ్ గాంధీ

మేడ్చల్ నియోజకవర్గం ప్రజా గొంతుకు ప్రతినిధి 21 మే 2025మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా బోడుప్పల్ నగరపాలక సంస్థ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ భారతదేశానికి శాస్త్ర సాంకేతిక రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చినటువంటి గొప్ప వ్యక్తి ,పరిపాలన విధానంలో అనేక సంస్కరణలు చేపట్టినటువంటి మహోన్నత వ్యక్తి, చిన్న వయసులోనే ప్రధానమంత్రి పదవిని చేపట్టినటువంటి గొప్ప వ్యక్తి, దేశం కోసం ప్రాణాలు అర్పించినటువంటి వ్యక్తిని తలుచుకోవడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. అనంతరం బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డి మాట్లాడుతూ బావి భారతదేశానికి ఒక గొప్ప స్ఫూర్తిదాత అని అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలోమాజీ మేయర్ తోటకుర అజయ్ యాదవ్ , కొత్త కిషోర్ గౌడ్ , లిభూక్య సుమన్, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు డివిజన్ నాయకులు తదితరులు పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులర్పించారు.



## మల్లాపూర్ లో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి/ఉప్పల్ ఉప్పల్ నియోజకవర్గంలోనిమల్లాపూర్ లో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారుగ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాల్లో అద్భుతమైన మార్పు తీసుకు వచ్చినటువంటి గొప్ప వ్యక్తి పరిపాలనలో సంస్కరణలు చేసినటువంటి వ్యక్తి అతి చిన్న వయసులో ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి పరిపాలన సౌలభ్యం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారు చివరకు దేశం కోసం తన ప్రాణాలర్పించారు అలాంటి గొప్ప వ్యక్తిని స్మరించుకోవడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. ఆధ్వర్యంలో బుధవారం రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు జరిగాయి. ఇంకా ఈ కార్యక్రమంలసీనియర్ కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు ,యూత్ కాంగ్రెస్,%చీూఖ×,దీజ,ాజ,ాు% సెల్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఒకే కుటుంబంలోని నలుగురు గద్వాల జిల్లా వాసులు మృతి...

ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా.కర్ణాటకరాష్ట్రంవిజయపురజిల్లామనగులిసమీపంలో21.05.25తెల్లవారుజామున సుమారు 5.00 గంటలప్రాంతంలో కారునుప్రైవేట్,ట్రావెల్స్ బస్సుఢీకొనడంతోసంభవించినప్రమాదంఈఘటనలో కారులో ఉన్న జోగులాంబ గద్వాల జిల్లామల్దకల్,మండలం మల్లెం దొడ్డి గ్రామానికి చెందిన టి.భాస్కర్, ఆయన భార్య పవిత్ర, అభిరామ్,జ్యోత్స్నతో పాటుకారుడ్రైవర్,శివప్ప అక్కడికక్కడేమృతి చెందగా భాస్కర్ పదేళ్ల కొడుకుప్రవీణ్,కుతీవ్రగాయాలు కాగా ఆస్పత్రికి తరలించిచికిత్సఅందిస్తున్నారు.

భాస్కర్,గద్వాలపట్టణంలోని కెనరా బ్యాంకులో విధులు నిర్వహిస్తు వారి కుటుంబసభ్యులతోగద్వాలపట్టణంలోనిబీసీకాలనీలోనివసిస్తున్నారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# కెసిఆర్ కి నోటీసులు ఇవ్వడం దురదృష్టకరం

### భావోద్వేగ ప్రకటన విడుదల చేసిన ఎంపీ రవిచంద్ర



ప్రజా గొంతుక హైదరాబాద్ /మే /21తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాక 10ఏండ్లు సుపరిపాలన అందించి అన్ని రంగాలలో గొప్పగా అభివృద్ధి చేసిన కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడాన్ని ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నరు

మహానేత, గొప్ప పాలనాదక్షులు కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడం తీవ్ర బాధాకరమని ప్రజలు అంటున్నరు

కాళేశ్వరం ప్రాజెక్టు ప్రపంచంలోనే గొప్ప ఎత్తిపోతల పథకం

ఇది ఒక్క మేడిగడ్డ బ్యారేజ్ మాత్రమే కాదు, మొత్తం 3బ్యారేజీలు,15 రిజర్వాయర్లు,9 సబ్ స్టేషన్లు,21పంప్ హౌస్ లు,203కిలోమీటర్ల టన్నెలింగ్ కెనాల్స్,1531కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్స్,530మీటర్ల ఎత్తుకు నీళ్లను ఎత్తిపోసే సిస్టమ్,240టీఎంసీల నీళ్ల వినియోగం.

మేడిగడ్డ మొత్తం 85పియర్స్ లో కేవలం మూడంటే మూడు కుంగిపోయినంత మాత్రాన ప్రాజెక్టు పూర్తిగా విఫలమైనట్టు కాదు

రాజకీయ దురుద్దేశంతో,కక్ష సాధింపు ధోరణితోనే నోటీసులు ఇవ్వడం జరిగింది

తెలంగాణలోని బీడు భూములకు నీళ్లిచ్చి సస్యశ్యామలం చేయాలనే దృఢ సంకల్పంతోనే కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును కట్టారు

చార్మినార్ వద్ద చోటు చేసుకున్న అగ్ని ప్రమాదం నుంచి దేశం దృష్టిని మళ్లించేందుకే కేసీఆర్ కు నోటీసులు ఇచ్చారు

ఇది కాంగ్రెస్ "డైవర్షన్ పాలిటిక్స్"లో భాగమే తప్ప మరొకటి కాదు

అధికార పార్టీ ఎన్ని కుట్రలు చేసినా, కుతంత్రాలు పన్నినా,అబద్ధాలు ఆడినా, దుష్ప్రచారం చేసినా యావత్ తెలంగాణ ప్రజలు కేసీఆర్ వెంటే ఉన్నారు

కాంగ్రెస్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసింది,చేస్తున్నది

ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చలేక,వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ఈ నోటీసులు ఇచ్చారు

ఈవిధంగా ఎన్ని నోటీసులు ఇచ్చినా,కేసులు బనాయించినా,వేధింపులకు దిగినా,కుట్రలు చేసినా బీఆర్ ఎస్ నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాడుతూనే ఉంటుంది

## ఉపాధి పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలి



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పెండింగ్ లో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ ల వేతనాలు వెంటనే చెల్లించాలి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బొడ్డుపల్లి వెంకన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు మెరుగుపరిచి ఉపాధి కూలీలను ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బొడ్డుపల్లి వెంకన్న ప్రభుత్వాన్ని కోరార నెక్కొండ మండల అన్ని గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సంఘం నాయకులతో కలిసి పనులను పరిశీలించిన అనంతరం బొడ్డుపల్లి వెంకన్న మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధికి నిధులు పెంచకుండా రెండున్నర లక్షలు ఉపాధి అవసరం ఉండగా బడ్జెట్లో 86000 కేటాయించి ఉపాధిని నిర్వీర్యం చేసే చర్యలు చేపడుతుందని అన్నారు పని ప్రదేశాలలో మండు టెండలో కూలీలకు నీడకు టెంటు త్రాగడానికి మంచినీరు మెడికల్ కిట్టు ఉండేలా చూడాలని సౌకర్యాలు కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వై పల్యం చెందాయని ప్రభుత్వం పని చూపకపోతే చటపకారం నిరుద్యోగ భృతి ఇవ్వాలి పనిచేసిన కూలీలకు వారం వారం డబ్బులు చెల్లించాలి మెట్ల వ్యవస్థను పునరుద్ధరించాలని ప్రభుత్వం పట్టణ ప్రాంత ప్రజలకు ఉపాధి పని వర్తింపజేయాలని పని దినాలు 150 రోజులకు పెంచాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు వేతనాలు పెంచి నెలవారీగా వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కోడూరు వీరస్వామి, మేడ మల్లయ్య, గజ్జల గోపాల్, శేషమ్మ, ఉపాధి కూలీలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు


## నూతన డిఎస్పీ ప్రసన్న కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు




ప్రజా గొంతుక న్యూస్,(మే21) సూర్యాపేట: డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ప్రసన్న కుమార్ ను మాజీ కౌన్సిలర్ కొండగడుపుల సూరయ్య జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్తపల్లి వెంకన్న లు బుధవారం డీఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువ బొకేలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు..

## రాజీవ్ గాంధీకి ఘనంగా నివాళులు అర్పించిన జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి ప్రతినిధి, మే 21 (ప్రజాగొంతుక) :



40 సంవత్సరాల వయసులో భారతదేశపు అతి పిన్న వయస్కుడైన ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జీ యువతకు రాజకీయాల్లో మార్గదర్శకుడిగా నిలిచారని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. భారతదేశపు గొప్ప కుమారుడు "రాజీవ్ గాంధీ" వర్ధంతి సందర్భంగా బుధవారం నాడు హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని గంగారాం హుడా కేఫ్ నందు ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహాన్నికి ఎంబిసి డెవలప్మెంట్ చైర్మన్ జేరిపేటి జైపాల్, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "ఓటు వేసే వయస్సును 18 సంవత్సరాలకు తగ్గించడం, పంచాయతీ రాజ్‌ను బలోపేతం చేయడం, టెలికాం ఐటీ విప్లవం, కంప్యూటరైజేషన్ కార్యక్రమాలు, శాంతి ఒప్పందాల కొనసాగింపు, మహిళా సాధికారత, సార్వత్రిక రోగనిరోధక కార్యక్రమం మరియు సమ్మిళిత విద్యపై ప్రాధాన్యతతో కొత్త విద్యా విధానం వంటి ఆయన అనేక ముఖ్యమైన కార్యక్రమాలు దేశంలో పరివర్తనాత్మక మార్పులను తీసుకువచ్చాయని, భారతరత్న శ్రీ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా వారు దేశానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. తన తల్లి అప్పటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ హత్య తర్వాత 1984లో రాజీవ్ గాంధీ కాంగ్రెస్ పార్టీ బాధ్యతలు స్వీకరించిన విషయాన్ని కూడా ఆయన గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్డినేటర్ రఘునందన్ రెడ్డి, టీపీసీసీ లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి, సీనియర్ నాయకులు బలింగ్ యాదగిరి గౌడ్, వీరేందర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ రఘుపతి రెడ్డి, డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ అలీ, బాష్పక యాదగిరి, మారేలా శ్రీనివాస్, జహంగీర్, నగేష్ నాయక్, మహిళల అధ్యక్షులు, నాయకులు కట్ల శేఖర్ రెడ్డి, ఉరిటీ వెంకట్ రావు, ఆయాజ్ ఖాన్, శేఖర్ ముదిరాజ్, నరేందర్ గౌడ్, సౌందర్య రాజన్, విజయ్ భాస్కర్ రెడ్డి, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ అభివృద్ధి కి అందరం కృషి చేయాలి..

### కొత్త గోదాం,మార్కెట్‌యార్డ్ మరమత్తులకి ప్రతిపాదనలు తయారచేయండి.

### మార్కెట్ యార్డ్ స్థలం అక్రమించకుండా పటిష్టమైన చర్యలు ఏర్పాటు.

రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్





మార్కెట్ అభివృద్ధికి అందరం కృషి చేసి రైతులకి, ప్రజలకి మెరుగైన సేవలు అందజేయాలని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.బుధవారం హుజూర్ నగర్ పట్టణం లోని మార్కెట్ యార్డ్ కమిటీ తో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి రాష్ట్ర నీటి పారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ లో కొత్త గోదాం నిర్మించుటకి అలాగే పాత గోదాం మరమ్మత్తులకి ప్రతి పాదనలు తయారు చేయాలని తెలిపారు.మేళ్లచెర్వు,చింతలపాలెం మండలాలలో సబ్ గోదాంలు నిర్మించుటకు స్థలం అన్వేషించాలని అధికారులకి ఆదేశించారు. మార్కెట్ కమిటీ సభ్యులు ఖమ్మం, మిర్యాలగూడ, జగ్గయ్యపేట, సూర్యాపేట మార్కెట్ యార్డులని పరిశీలించి రైతులకి, సమాజానికి ఉపయోగపడే ఏ పనికైనా సహకరిస్తానని మంత్రి ఈ సందర్బంగా తెలిపారు. మార్కెట్ యార్డ్ స్థలం, సివిల్ సప్లై గోదాం స్థలం లు ఆక్రమణ కి గురి కాకుండా కమిటీ సభ్యులు,అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక అరుణ్ కుమార్ దేశముఖ్,ఆర్డీవో శ్రీనివాసులు,జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేశ్వరశర్మ, తహసీల్దార్ నాగార్జున రెడ్డి, అధికారులు, సిబ్బంది,మార్కెట్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## పెద్దమ్మ దేవాలయంలో ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేక పూజలు

శేరిలింగంపల్లి ప్రతినిధి, మే 21 (ప్రజాగొంతుక) : మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఖానమేట్ లో గల చిన్న పెద్దమ్మ దేవాలయంలో జరిగిన పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, జంగయ్య యాదవ్, సాంబశివరావు, రాంచందర్, బ్రిక్ శ్రీనివాస్, గుమ్మడి శ్రీనివాస్, అనిల్, సంతోష్, గంగాధర్, రవి, శ్రీనివాస్ గుప్తా, మహేందర్, తైలి కృష్ణ, రంగస్వామి, మల్లేష్, యాదమ్మ మరియు తదితరులు పాల్గొన్నారు.

## వివాహవేడుకకు హాజరైనఎమ్మెల్సీ చల్లావెంకట్రామిరెడ్డి,ఎమ్మెల్యే,విజయుడు...

ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా.

జోగులాంబగద్వాలజిల్లాఅలంపూర్,నియోజకవర్గంలోనిఇటిక్యాలమండలకేంద్రానికిచెందిన పోలీస్.యుగంధర్ రెడ్డి(రేషన్,డీలర్)కుమార్తె (హర్షిణి వెడ్స్ రోహిత్ రెడ్డి)ల వివాహం శ్రీశ్రీశ్రీ బీచ్ పల్లి ఆంజనేయ స్వామిదేవస్థానఆవరణలోగలచండూర్,నాగప్ప నాయుడు ఫంక్షన్ హాల్ నందు జరిగిన వివాహ మహోత్సవ వేడుకకు హాజరై,నూతనవధూవరులను అక్షింతలు చల్లి ఆశీర్వదించిన ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్సీచల్లావెంకట్రామిరెడ్డి, అలంపూర్ శాసనసభ్యులువిజయుడు. ఈ,కార్యక్రమంలోబిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రాజీవ్ గాంధీ ఆదర్శం తోనే తెలంగాణలో రాజీవ్ యువ వికాసం పథకం

### రాజీవ్ గాంధీ జీవితం దేశంలో యువతకు ఆదర్శనీయం

ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.రాజీవ్ గాంధీ ఆదర్శం తోనే తెలంగాణలో రాజీవ్ యువ వికాసం పథకం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి అన్నారు.భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయరాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మట్టి బాల రాజు,నీల రమేష్,మహిపాల్ రెడ్డి, మ్యాకల ఉపేందర్ రెడ్డి,బీసీ సెల్ అధ్యక్షులు దాచేపల్లి నర్సింగ్ రావు,ఎస్టీ సెల్ అధ్యక్షులు కురాకుల రవి, సీనియర్ నాయకులు పందిపల్లి ఎల్లా రెడ్డి,నర్సిరెడ్డి, కొడవటూర్ ఆలయ కమిటీ డైరెక్టర్లు నిమ్మ కరుణాకర్ రెడ్డి,రామకృష్ణ, పెనిమెల్లి వెంకటేష్,శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బోధసు స్వామి,సత్తయ్య,వెంకటేష్,ఇందిరమ్మ కమిటీ మెంబర్లు అవధూత శ్రీనివాస్, దేవరకొండ రమేష్,వెంకట్ రెడ్డి,చిమ్ముల సుధాకర్ రెడ్డి,శ్రీశైలం,పొన్నం కరుణాకర్, మ్యాకల రమేష్,ఎస్టీ సెల్ జిల్లా కోఆర్డినేటర్ కూరాకుల సుభాష్,యువ నాయకులు అఖిల్ మాల,నిడిగొండ శివ, లింగాల రాజేందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు...

## మంత్రాలు వస్తాయని అవమానించిన వారిపై కేసు నమోదు

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట మే 21 :హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పెద్దకోడపాక గ్రామానికి చెందిన కోకిల ప్రమీలను ఉపాధి హామీ పని దగ్గర అదే గ్రామానికి చెందిన ఐదుగురు వ్యక్తులు కోగిల అహల్య, కోగిల జయమ్మ, కోగిల మొగిలి, మంద ఐలయ్య మరియు అతని భార్య మంద కొమరమ్మ అను ఐదుగురు నీకు మంత్రాలు వస్తాయి అని నీవు మాతో ఉపాధి హామీ పనికి రావద్దు నీవు మాతో కలిసి పని చేయడానికి వీలు లేదు ఇకనుండి వెళ్ళిపోమని దుర్భిషలాడుతూ నీకు మంత్రాలు వస్తాయని తిడుతూ చెప్పుతో కొట్టడానికి ప్రయత్నించారని అవమానించి ఎందుకు బతుకుతావు చావరాదని నానా బూతులు తిట్టడంతో ప్రమీల ఇంటికి వచ్చి సుమారు పది గంటలకు పురుగుల తాగి ఆత్మహత్యాయత్నం చేసుకుంది విషయం తెలుసుకున్న ప్రమీల కుమారుడు కొగిల చంద్రమౌళి ఫిర్యాదు మేరకు ఐదుగురుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పరమేశ్వర్ తెలిపారు.



## దేశానికి ఆదర్శం రాజీవ్ గాంధీ

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం



జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారి ఆదేశాల మేరకు మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య,బచ్చన్నపేట పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జంగిటి విద్యానాథ్ బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ గారి 34 వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి నివాళులర్పించడం జరిగింది.బచ్చన్నపేట మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, వృద్ధులకు, బాలింతలకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగించాలని కొనియాడారు. విప్లవాత్మకమైన కంప్యూటర్ యుగానికి కంప్యూటర్ యుగానికి నాంది పలికిన మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ తన కుటుంబ నేపధ్యమే భారతదేశానికి ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సేల్ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి నారాయణరెడ్డి, మాజీ ఎంపిటిసి లునల్లగోనిపుష్పబాలకిషన్ , ఎండి మసూద్ ,మాజీ సర్పంచులు గిద్దల రమేష్, పిన్నింటి బాపురెడ్డి ,జిల్లా ఓ బి సి వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి శ్రీనివాస్, బచ్చన్నపేట గ్రామ ఉపాధ్యక్షుడు గంధ మల్ల క్రిష్టయ్య సీనియర్ నాయకులు దిడ్డిగ రమేష్ .అమృత రెడ్డి. గుర్రపు బాలరాజు. పంది పల్లి నర్సిరెడ్డి, గార్లపాటి మహిపాల్ రెడ్డి, సద్ది నర్సిరెడ్డి, కళ్లెం రమేష్, కో క్కలకొండ బాబు, పెద్దటి శ్రీనివాస్, బొమ్మెన రాజయ్య, తమ్మడి మహేందర్, ఎర్రోళ్ల రాజు, సందేల రాము, కంటెం కరుణాకర్, మచ్చ సుధాకర్, ఆరే మోహన్ ,ఎండి జహంగీర్, అందే సంజయ్, కొయ్యడ శీను, ఎల్లారెడ్డి, బోడ పట్ల ఐలయ్య, బడే కోల్ శ్రీనివాస్ రెడ్డి, నర్మెట ఆంజనేయులు, నిమ్మ కరుణాకర్ రెడ్డి కర్రే లక్ష్మయ్య ,ఎండి షాబుద్దీన్ ,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## ఆడబిడ్డల వివాహాలకి పుస్తె మట్టెలు కానుకగా అందించిన వాస్విక్ ఫౌండేషన్

ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. బచన్నపేట మండలం కేశిరెడ్డిపల్లి గ్రామానికి చెందినతుడుము సంతోష, క్రీ.శే ఐలయ్య గార్ల కుమార్తె సుకన్య వివాహానికి మరియు బచన్నపేట మండలం బసిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన చెప్యాల యాధలక్ష్మి క్రీ.శే కనకయ్య కూతురు ప్రియాంక వివాహానికి వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్,వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డిలు పుస్తె మట్టెలను మరియు 5000 రూపాయల నగదు మల్లవరం సుష్మిత వెంకటేశ్వర్లు రెడ్డి చేతుల మీదుగా అందివ్వడం జరిగింది. ఈ పేదింటి కూతురి వివాహానికి వారి ఆర్థిక పరిస్థితులను తెలుసుకున్న వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్, వైస్ చైర్మన్ వారికి పుస్తె మట్టలను కానుకగా బచ్చన్నపేట మండలంలోని వారి ఇంటి వద్దకు వెళ్ళి కుటుంబ సభ్యుల సమక్షంలో కానుకగా ఇవ్వడం జరిగింది.అనంతరం వారి కుటుంబ సభ్యులు ఎంతో సంతోషాన్ని వ్యక్తంచేస్తూ ఫౌండేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు . కార్యక్రమంలో ఆముదాల భూపాల్ రెడ్డి,నూకల నర్సిరెడ్డి, నూకల రమేష్ రెడ్డి, గొట్టే చంద్రమౌళి,కక్కెర్ల ఉపేందర్, సూర్య భాయ్,పిల్లి ఆంజనేయులు, బాలరాజు గౌడ్, సాగర్,గాలి తిరుపతి,సందీప్,నర్సింగ రావు, రమ్య తదితరులు పాల్గొన్నారు.





## యువకుడి అంతిమయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే



ప్రజా గొంతుక/ మల్యాలమల్యాల మండల కేంద్రానికి చెందిన పొన్నం మనోజ్ గౌడ్ ఇటీవల పోలాండ్ దేశం లో రోడ్డు ప్రమాదం లో మరణించారు. ఈ సందర్భంగా చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం గారు ప్రత్యేక చొరవ తీసుకొని పోలాండ్ ఎంబసీ తో మాట్లాడి వారం రోజులలో మనోజ్ భౌతిక దేహాన్ని గ్రామానికి తెప్పించారు.మనోజ్ భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రభుత్వం తరుపున భవిష్యత్తులో అన్ని రకాల సహాయలు అందజేస్తామని ఎమ్మెల్యే అన్నారు. జిల్లా యూత్ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శనిగారపు తిరుపతి, సంత ప్రకాష్ రెడ్డి, బట్టు విజయ్, మిలిటరీ శీను, కంచర్ల లక్ష్మణ చారి , నేరెళ్ల సతీష్ రెడ్డి ,కిషన్ రెడ్డి , అరుణ్ తదితరులు ఉన్నారు.